నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

కర్నూలు | నంద్యాల

శుక్రవారం | 07 మార్చి 2025 పేజీలు 8


## అంతర్ రాష్ట్ర ఏటీఎం దొంగల ముఠా అరెస్టు



నిందితులను మీడియా ముందు హాజరు పరిచిన ఎస్పీ విక్రాంత్ పాటిల్

**కర్నూలు క్రైం, మేజర్ న్యూస్ :** హర్యానాకు చెందిన అంతర్‌రాష్ట్ర దొంగల ముఠాలోని నలుగురు నింధితులను అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించినట్లు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ తెలిపారు. గురువారం స్థానిక జిల్లా పోలీస్ కార్యాలయంలో వ్యాస ఆడిటోరియంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఉత్తరాది రాష్ట్రాల్లో ఏటిఎం దొంగతనాలకు పాల్పడుతున్న ముఠా గత నెల ఉలింద కొండ పోలీస్‌స్టేషన్ పరిధిలోని చిన్నటేకూరు వద్ద ఏటిఎం ను దొంగలించేందుకు ప్రయత్నించిన మిగతా 2లో

## బోర్డు తిప్పేసిన జనని మాక్స్ సొసైటీ

- రూ.40 లక్షలు టోకరా పెట్టిన సీఈఓ
- జననీ సొసైటీకి తాళాలు వేసిన బాధితులు
- సిబ్బందికి జీతాలు ఇవ్వకుండా ఉడాయించిన సీఈఓ ఏవి రమణ

**చాగలమర్రి ,మేజర్ న్యూస్ :** కాయ కష్టం చేసి అలుపెరగకుండా పనిచేసి కాస్తో కూస్తో మిగిల్చుకొని ఆ డబ్బులు ఆదా చేసి జీవనాన్ని కొనసాగించుకుందాం అనే ఆలోచనలాలో ఉండి ప్రతి నెల డిపాజిట్ చేసి దాదాపు రూ .40 లక్షల రూపాయల ను జమ కావడంతో, చాగలమర్రిలోని జనని మ్యాక్స్ లిమిటెడ్ పేరుమీద రిజిష్టర్ చేయించి చక్కగా సామాజిక సేవ చేస్తున్న జనని మ్యాక్స్ సొసైటీ బోర్డు తిప్పేసి డిపాజిటర్లకు టోకరా పెట్టేసిన వైనం చాగలమర్రిలో నెలకొంది. వివరాల మేరకు జననీ మాక్స్ లిమిటెడ్ పేరుతో రిజిష్టర్ నెంబర్ యం ఎ సి / కేఎన్‌ఎల్ / డి సి ఓ /2021/4319 చక్కగా రిజిష్టర్ చేయించుకుని, ఇదే పేరుతో కోవెలకుంట్ల,ఆళ్లగడ్డ, బనగానపల్లె, నంద్యాలలో మిగతా 2లో



సొసైటీ ఎంబ్లం



డిపాజిట్ ల కోసం బ్యాంక్ అధికారిచే సూచనలు ఇప్పిస్తున్న దృశ్యాలు ( ఫైల్ ఫోటో)

## నంద్యాలలో ఈడి సోదాలు

- ఎస్‌డిపిఐ కార్యాలయంలో తనిఖీలు
- ఈడి రైడ్ కాదు.. బీజేపీ రైడ్..
- నంద్యాల ఎస్‌డిపిఐ అధ్యక్షులు ఎజాస్ హుస్సేన్


కార్యాలయానికి చేరుకున్న ఈడీ అధికారులు

**నంద్యాల, మేజర్‌న్యూస్ బ్యూరో:** నంద్యాల జిల్లా కేంద్రంలో ఎన్ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ అధికారులు సోదాలు నిర్వహించారు. ఆత్మకూరు బస్టాండు సమీపంలోనే సోషియల్ డెమక్రటిక్ పార్టీ ఆఫ్ ఇండియా కార్యాయలంలో గురువారం ఉదయం నుంచి సాయంత్రం వరకు ఇడి అధికారులు తనిఖీలు నిర్వహించారు. గురువారం ఉదయం కేంద్ర బలగాలతో కార్యాలయం వద్దకు చేరుకున్న ఇడి అధికారులు సుమారు 8 గంటల పాటు తనిఖీ చేశారు. కార్యాలయంలో ఇడి అధికారులు తనిఖీ చేస్తున్న విషయం తెలిసిన వెంటనే ఆ పార్టీ కార్యకర్తలు పెద్ద ఎత్తున అక్కడి చేరుకొని ఆందోళనకు దిగారు. మిగతా 2లో


కార్ల ఎదుట ఎస్‌డీపీఐ నిరసన



నంద్యాలలో ఎస్‌డీపీఐ కార్యాలయం

## హంస వాహనంపై విహరించిన శ్రీ జ్వాలా నరసింహుడు

- దిగువలో ధ్వజారోహణం



**ఆళ్లగడ్డ, మేజర్ న్యూస్ :** ఎగువ అహోబిలంలో జరుగుతున్న బ్రహ్మోత్సవాలలో భాగంగామూడవ రోజైన గురువారం ఉదయం శ్రీ జ్వాల నరసింహా స్వామి హంస వాహనంపై కొలువు దీరి ఆలయ మాడ వీధుల గుండా వివరించారు. ఉత్సవమూర్తి శ్రీ జ్వాల నరసింహా స్వామిని ప్రత్యేకంగా అలంకరించి పట్టు వస్త్రాలు పూల మాలలతో అలంకరించి పూజలు నిర్వహించారు. మధ్యాహ్నం ఉత్సవముమూర్తులకు అర్చకులు వేదమంత్రాల మధ్య పంచామృతాభిషేకం నిర్వహించారు. రాత్రి శ్రీ జ్వాల నరసింహ స్వామి సూర్యప్రభ వాహనంపై భక్తులకు మిగతా 2లో



## కనికరం లేని హృదయాలు

- బ్యాంక్ అధికారుల నిర్లక్ష్యానికి చిన్నారి బలి
- బ్యాంక్‌లోనే గర్భవతి ప్రసవ వేదన..
- 15 రోజులుగా బ్యాంక్ చుట్టూ తిరిగిన గర్భవతి
- రక్తపు మడుగులతో ఆటోలో ఆసుపత్రికి తరలింపు
- బ్యాంక్ అధికారుల పై ఆగ్రహం వ్యక్తం చేస్తున్న బంధువులు, ప్రజలు


రక్తపు మడుగులో ఆటోలో తరలిస్తున్న నిండు గర్భిణి

సూర్య

శుక్రవారం | 07 మార్చి 2025

# అంతర్‌రాష్ట్ర ఏటిఎం దొంగల ముఠా అరెస్టు

(మొదటి పేజి తరువాయి)

నింధితులను క్రైం పార్టీ పోలీసులు చాకచక్యంగా పట్టుకున్నారన్నారు. హర్యానా రాష్ట్రానికి చెందిన షాహిద్ ఖాన్, ఇమ్రాన్ ఖాన్, జంషద్ ఖాన్, షావ్‌కార్ ఖాన్‌లు ముఠాగా ఏర్పడి ఏటిఎం మిషన్లను దొంగతనం చేసి వాటిలో ఉన్న డబ్బులను దొంగిలిస్తూ ఉండేవారని అందులో భాగంగా చిన్నటేకూరు వద్ద గత నెల 23వ తేదీన ఏటిఎంను ఎత్తుకెళ్లేందుకు 4వ పట్టణ పోలీస్‌స్టేషన్ పరిధిలో ఉన్న టోయింగ్ వాహనాన్ని దొంగలించి దాని సహాయంతో ఏటిఎం చోరీకి పాల్పడుతుండగా అలారం మోగడంతో స్థానికులు,పోలీసులు వచ్చేలోపు పరారయ్యారు. ఇది గమనించిన పోలీసులు డిఎస్పీ బాబూ ప్రసాద్ ఆద్వర్యంలో సాంకేతిక పరిజ్ఞానంతో రూరల్ సిఐ చంద్రబాబు



స్వాధీనం చేసుకున్న వస్తువులను పరిశీలిస్తున్న ఎస్పీ

నాయుడు,త్రీ టౌన్ సిఐ శేషయ్య,ఓర్వకల్లు ఎస్ఐ సునీల్ కుమార్, ఉలిందకొండ ఎస్ఐ ధనుంజయలు నాలుగు బృందాలుగా ఏర్పడి పారిపోయిన దొంగల కోసం గాలిస్తుండగా గురువారం చెట్లమల్లాపురం గ్రామ సమీపంలో నేషనల్ హైవే పక్కనున్న ఓ దాబా వద్ద నింధితులను అరెస్టు చేశామన్నారు. వారి వద్ద నుండి ఒక గ్యాస్ కట్టర్,గ్యాస్ సిలిండర్, రెండు కత్తులు,తాళాలు,తెరవడానికి ఉపయోగించిన దొంగ తాళాలు స్వాధీనం చేసుకున్నామన్నారు. ఇందులో ఉన్న ఇమ్రాన్ ఖాన్ 15ఏటిఎం దొంగతనాల్లో నింధితుడిగా ఉన్నాడని తెలిపారు. మిగతవారిని కూడా తదుపరి విచారణలో విచారిస్తామన్నారు. ఈ నింధితుల అరెస్టును పంజాబ్,హర్యాన,ఢిల్లీ, ఉత్తర ప్రదేశ్ రాష్ట్రాలకు కూడా పంపుతామన్నారు. వీరిని పట్టుకున్న పోలీస్ బృందాలను ఆయన అభినందించి రివార్డులు అందచేశారు. ఈ కార్యక్రమంలో సైబర్ సిఐ వేణుగోపాల్, దేవనకొండ సిఐ వంశీధర్, క్రైం పార్టీ పోలీసులు శేఖర్, సురేష్,చంద్రశేఖర్, ఉలిందకొండ, ఓర్వకల్ పోలీస్‌స్టేషన్ల క్రైం పార్టీ పోలీసులు పాల్గొన్నారు.

# నంద్యాలలో ఈడి సోదాలు

(మొదటి పేజి తరువాయి)



విలేఖరులతో మాట్లాడుతున్న ఏజాస్ హుస్సేన్

ఎస్‌డిపిఐ నాయకులు, కార్యకర్తలు ఒక వైపు నిరసన తెలుపుతూనే అధికారులు సహకారం అందించారు. సాయంత్రం వరకు కొనసాగిన తనిఖీల్లో కార్యాలయంలో ఎటువంటి అనుమానస్పద పత్రాలు లభించకపోవడంతో తనిఖీలపై ఆ పార్టీ ప్రతినిధులకు రాతపూర్వకంగా వివరాలను అధికారులు అందించారు. ఇడి తనిఖీలు చేస్తుండటంతో ఆ ప్రాంతంలో ఏమి జరుగుతుందోనని ప్రజల్లో ఆందోళన కనిపించింది. కేంద్ర బలగాలు కార్యాలయాన్ని తమ ఆధీనంలోకి తీసుకొని తనిఖీలు చేశారు. కార్యాలయంలో పత్రాలను పరిశీలించారు. పార్టీకి ఆదాయ వనరులతో పాటు లావాదేవీలను పూర్తిగా పరిశీలించారు. కార్యాలయంలో ఏలాంటి అనుమానాస్పద పత్రాలు లభించకపోవడంతో ఈడీ అధికారులు వెళ్లిపోయారు. అనంతరం ఎస్‌డీపీఐ నంద్యాల అధ్యక్షులు ఎజాస్ హుస్సేన్ మాట్లాడుతూ ఈడీ రైడ్‌కాదని బీజేపీ రైడ్‌గా అభివర్ణించారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం ఈడీని ఒక ఆయుధంగా మార్చుకుందని అన్నారు. వక్ఫ్ బిల్లుకు వ్యతిరేకంగా ఎస్‌డీపీఐ దేశ వ్యాప్తంగా పోరాడుతుందని అన్నారు. దీనిని జీర్ణించుకోలేని కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం ఎస్‌డీపీఐ జాతీయ అధ్యక్షుడిని ఢిల్లీలో అరెస్టు చేసిందని అన్నారు. అందులో భాగంగానే దేశ వ్యాప్తంగా ఎస్‌డీపీఐ కార్యాలయాల్లో తనిఖీలు నిర్వహించారని అన్నారు. ఈడీ తనిఖీలను రాజకీయ కక్ష ప్రేరేపిత చర్యగా ఆయన అన్నారు. మజీద్‌ఖాన్ మాట్లాడుతూ ఎస్‌డీపీఐ దేశ వ్యాప్తంగా ప్రజాస్వామ్య బద్ధంగా నిరసనలను తెలుపుతుందని అన్నారు. బీజేపీ, ఆర్‌ఎస్‌ఎస్‌లకు భయపడే ప్రసక్తే లేదని అన్నారు. బీజేపీ తీసుకొనే ప్రజా వ్యతిరేక విధానాలపై పోరాడేందుకు ఎస్‌డీపీఐ ముందు వరుసలో ఉంటుందని అన్నారు. ఈడీ దాడులు ప్రజాస్వామ్యానికి ముప్పుగా అభివర్ణించారు. ఎస్‌డీపీఐ చట్టానికి లోబడి ప్రజా హితాన్ని కాపాడే విధంగా పని చేస్తుందని అన్నారు. తనిఖీల అనంతరం ఈడీ అధికారులు ఎస్‌డీపీఐ ప్రతినిధులకు తనిఖీల వివరాలను అందించారు.

**ఈడీ దాడిని ఖండించిన సీపీఐ:**

నంద్యాలలో ఈడీ దాడిని సీపీఐ పార్టీ ఖండించింది. రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రామాంజనేయులు, జిల్లా కార్యదర్శి రంగనాయుడు, సహాయ కార్యదర్శి బాబాఫకృద్దీన్‌లు మాట్లాడుతూ కార్యాలయంపై దాడి సరైనది కాదని అన్నారు. ప్రజాస్వామ్యంలో శాంతియుతంగా నిరసన తెలిపే హక్కు ప్రతి ఒక్క రాజకీయ పార్టీకి ఉందని అన్నారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం ప్రజాస్వామ్య హక్కులను కాలరాయడం సరైనది కాదని అన్నారు.

# హంస వాహనంపై విహరించిన శ్రీ జ్వాలా నరసింహుడు

(మొదటి పేజి తరువాయి)



దర్శనమిచ్చారు. సూర్యప్రభ వాహనంపై స్వామివారిని ఆలయ మాడ వీధుల గుండా గ్రామోత్సవం నిర్వహించారు.

**దిగువ అహోబిలంలో :** దిగువ అహోబిలంలో బ్రహ్మోత్సవాలలో భాగంగా రెండవ రోజైన గురువారం ధ్వజారోహణ కార్యక్రమం అంగరంగ వైభవంగా జరిగింది. ఆలయ ప్రధాన అర్చకులు వేణుగోపాలాచార్యులు ఆధ్వర్యంలో అర్చక బృందం వేకువజామునే ధ్వజస్తంభానికి గరుత్మంతుని చిత్రపటాన్ని ఎగురవేసి ఉత్సవాలకు ధ్వజారోహణ కార్యక్రమం నిర్వహించారు. ఉత్సవ మూర్తులైనశ్రీ ప్రహ్లాదవరద స్వామి, శ్రీదేవి, భూదేవి అమ్మవార్లను ప్రత్యేకంగా అలంకరించి పూజలు నిర్వహించారు. అనంతరం ప్రత్యేక పల్లకిలో కొలువుంచి ఆలయ ప్రాంగణంలో కొలువుంచి ధ్వజారోహణ కార్యక్రమం నిర్వహించారు. అహోబిలం 46వ పీఠాధిపతి శ్రీవన్ శ్రీ శఠగోప రంగనాథ యతేంద్ర మహాదేశికన్ స్వామి ఆధ్వర్యంలో వైభవంగా నిర్వహించారు. సాయంత్రం భేరి పూజ నిర్వహించారు. ఆలయ ప్రాంగణంలో భేరీ తాటను వాయిస్తూ దేవతలను ఆహ్వానించారు. రాత్రి సింహ వాహనంపై శ్రీ ప్రహ్లాద వరద స్వామి కొలువుదీరి మాడ వీధుల గుండా గ్రామోత్సవం నిర్వహించారు.





**నేడు అహోబిలంలో :** ఎగువ అహోబిలంలో శుక్రవారం ఉత్సవ మూర్తి శ్రీ జ్వాల నరసింహ స్వామి, శ్రీదేవి భూదేవి అమ్మవార్లకు గ్రామోత్సవం, రాత్రి హనుమంత వాహనంపై కొలువుదీరనున్నారు. దిగువ అహోబిలంలో ఉదయంహంస వాహనం, రాత్రి ఉత్సవమూర్తి శ్రీ ప్రహ్లాద వరద స్వామి సూర్య ప్రభ వాహనంపై కొలువుదీరి ఆలయ మాడవీధుల గుండా ఊరేగనున్నారు. ఈ ఉత్సవాలు అహోబిలం జనరల్ మేనేజర్ మురళీధరన్, జాబితా సలహా సభ్యులు వైకుంఠం, మణిందర్ / అడ్మినిస్ట్రేషన్ సుదర్శన్‌ల ఆధ్వర్యంలో వైభవంగా జరుగుతున్నాయి.

# బోర్డు తిప్పేసిన జనని మాక్స్ సొసైటీ

(మొదటి పేజి తరువాయి)




డిపాజిట్ల వడ్డీ వివరాలు చూస్తున్న బ్రోచర్లు, జననీ మాక్స్ సొసైటీ హెల్త్ ప్రోగ్రాం ఫోటో( ఫైల్ ఫోటో)

ఈ సంస్థలు ఉన్నాయని చాగలమర్రి మండలంలో న్యూ బిల్డింగ్స్ కాలనీ లో నలుగురు సిబ్బంది పెట్టి వివిధ సామాజిక సేవలను చేస్తూ ప్రజలకు నమ్మకం కలిగిస్తూ ఆ సిబ్బంది అయినా పర్వీన్ క్యాషియర్, విమల ఫీల్డ్ ఆఫీసర్, బాబు డైలీ కలెక్షన్, అడ్వైజర్ గా జ్యోతిని నియమించి దాదాపు రూ .40 లక్షలను డిపాజిట్లు రూపంలో సేకరించడం జరిగింది. బ్రాహ్మణ పల్లెకు చెందిన మిలిటరీ విరామ ఉద్యోగస్తులు వద్ద రూ .30 లక్షలకు పైగా డిపాజిట్ చేయించారని, అలాగే మండలంలో వివిధ గ్రామాల్లో రూ .10 లక్షల రూపాయలను డిపాజిట్ సేకరించడం జరిగింది. రూ 40 లక్షల రూపాయలు డిపాజిట్ అయిన తర్వాత జనని మ్యాక్స్ సొసైటీలో సీఈఓ గా విధులు నిర్వహిస్తున్న ఏవి రమణ కనిపించకపోవడంతో అందులో పనిచేసే సిబ్బందికి, డిపాజిటర్లు లబోదిబోమంటున్నారు. జననీ మాక్స్‌లిమిటెడ్ పేరుతో ఉన్న కార్యాలయమునకు తాళం వేయడం జరిగింది. జననీ మాక్స్ లిమిటెడ్‌తాళం వేయడం వల్ల పనిచేసే సిబ్బందికి జీతాలులేకపోవడంతో ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. డిపాజిటర్లు పోలీసులను ఆశ్రయించి కేసు నమోదు చేయడం జరిగింది.

# కనికరం లేని హృదయాలు

**కోసిగి మేజర్ న్యూస్:** నిండు చూలాలు, గర్భవతి, మహిళ అని జాలి, కరుణ, దయ లేకుండా తమ విధులే ధ్యేయంగా పనిచేస్తు గర్భవతి అని జాలిలేకుండా కనికరం కూడా లేకుండా చిన్నారిని బలి తీసుకున్న కనికరంలేని బ్యాంకు అధికారులు అంటూ ప్రజలు ఆగ్రహం వ్యక్తంచేసిన సంఘటన కోసిగిలోని భారతీయ స్టేట్ బ్యాంక్‌లో చోటు చేసుకుంది. వందగల్లు గ్రామం నుండి కోసిగిలోని 6వ వార్డుకు చెందిన జాలిమంచి సురేష్ అనే యువకుడికి జాలిమంచి అంజలి అనే మహిళతో వివాహం జరిగింది. అయితే కొన్ని సంవత్సరాలకు జాలమంచి అంజలి గర్భవతై తమ సొంతూరైన వందగల్లు గ్రామంలో తల్లిదండ్రుల దగ్గరకు వెళ్ళిపోయింది. అయితే గతంలో జాలిమంచి అంజలి తల్లిదండ్రులు పెట్టిన పేరు ప్రకారంగా బ్యాంక్ అకౌంట్‌ను భారతీయ స్టేట్ బ్యాంక్‌లో ఓపెన్ చేసుకుంది. అయితే వివాహం అయిన తరువాత వాళ్ళ భర్తకు చెందిన ఇంటిపేరును మార్చడం జరిగింది. దీనితో బ్యాంక్ అకౌంట్‌లో ఒకపేరు ఆధార్‌లో ఒకపేరు ఉన్నటు అంజలికి బ్యాంక్ అధికారులు తెలిపారు. 9నెలల గర్భవతి కావడంతో రోపో ఎల్లుండో కాన్పు అవుతుందని కాన్పు తరువాత వచ్చే డబ్బులు అకౌంట్‌లోకి జమ అవుతాయని వైద్యాధికారులు అకౌంట్‌ను సరి చేసుకోవాలని చెప్పడంతో భర్త సురేష్ బ్యాంక్ అధికారులకు అకౌంట్‌ను సరిచేయాలని తెలిపారు. అయితే తప్పనిసరిగా ఖాతాదారులు రావాలని లేకపోతే సమస్య పరిష్కారం కాదని చెప్పడంతో వారు అంజలిని బ్యాంక్ దగ్గరకు తీసుకురావడం జరిగింది. 9నెలల గర్భవతిని నా భార్య బ్యాంక్ మెట్లు ఎక్కడానికి ఇబ్బందిగా ఉందని అధికారులకు చెప్పడం జరిగింది. అలాంటివి మాకు సంబంధంలేదు.. తప్పనిసరిగా ఖాతాదారులు ఉండాలని చెప్పడంతో 9నెలల గర్భవతిని 20 మెట్లుకుపైగా ఉన్న మెట్లును గర్భవతిని ఎక్కించి అధికారులకు చూపించడం జరిగిందన్నారు. ఆధార్‌లో ఒకపేరు అకౌంట్‌లో ఒపేరు ఉండడంతో అఫిడివిటి తీసుకురావాలని చెప్పడంతో అఫిడివిటి తీసుకువచ్చి 15 రోజులు కావస్తున్నా.. నిండు గర్భవతిని బ్యాంక్ చుట్టూ అధికారులు నిండు గర్భవతిని తిప్పుకున్నారని సురేష్ ఆరోపించారు. గురువారం కూడా బ్యాంక్‌పైకి రావాలని చెప్పడంతో మెట్లు ఎక్కే సమయంలో గర్భవతి రక్తస్రావం అయ్యి ఇబ్బందులకు గురికావడంతో రక్తపు మడుగులోనే పడిఉన్న మహిళను చూసి చుట్టూ ఉన్న మహిళల సహాయంతో ఆటోలో కోసిగి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి పరిస్థితి విషమంగా ఉండడంతో ఆదోని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా అక్కడ ప్రభుత్వ వైద్యాధికారులు చేతులెత్తేయడంతో ఓ ప్రైవేటు ఆసుపత్రిలో కాన్పు అయ్యింది. అయితే చివరికి మగపిల్లవాడు పుట్టిన కొన్ని నిమిషాలకే చనిపోవడంతో తల్లిదండ్రుల వేదన ఆసుపత్రంతా మారుమ్రోగిపోయింది. ఈ చిన్నారి మృతికి బ్యాంక్ అధికారులే కారణమని బంధువులు, ప్రజలు ఆగ్రహం వ్యక్తంచేస్తున్నారు.

# బాలికను తల్లిదండ్రులకు అప్పగించిన డిఎస్పీ

**కర్నూలు క్రైం, మేజర్ న్యూస్ :** మూడవ పట్టణ పోలీస్‌స్టేషన్ పరిధిలోని నాగిరెడ్డి రెవెన్యూ కాలనీలో ఇంటి నుండి తప్పిపోయిన నాలుగేళ్ల హిమ అనే చిన్నారిని గంటలోపు వెతికి పట్టుకుని తల్లిదండ్రులకు అప్పగించినట్లు కర్నూలు డిఎస్పీ జె బాబూ ప్రసాద్ తెలిపారు. గురువారం నాగిరెడ్డి కాలనీలో నివాసం ఉంటున్న శిరీష అనే మహిళ తన నాలుగేళ్ల కూతురు హిమ ఇంటివద్ద ఆడుకుంటూ తప్పిపోయిందని చుట్టుపక్కల వెతికినా కనిపించకపోవడంతో స్థానిక పోలీస్‌స్టేషన్‌కు ఫిర్యాదు చేసింది. ఈ విషయాన్ని సిఐ శేషయ్య డిఎస్పీ బాబూ ప్రసాద్‌కు తెలపడంతో ఆయన ఎస్ఐ మన్మధ విజయ్,హెడ్ కానిస్టేబుల్ రంగారావు,రాంబాబు, చెంచన్న, హనుమంతు,నాగేశ్వరరావులు మూడు బృందాలుగా ఏర్పాటు చేశారు. చెక్‌పోస్టు వద్ద గుడ్ షెఫర్డ్ స్కూల్ వద్ద పాప ఆచూకీని కనుగొని తల్లి శిరీషకు అప్పజెప్పినట్లు డిఎస్పీ తెలిపారు.



చిన్నారిని తల్లికి అప్పజెబుతున్న డిఎస్పీ బాబూ ప్రసాద్

# సర్వేలు పకడ్బందీగా నిర్వహించాలి

**కర్నూలు నగరం, మేజర్ న్యూస్ :** సర్వేలు పకడ్బందీగా నిర్వహించాలని నగరపాలక సంస్థ మేనేజర్ యన్ చిన్నరాముడు సచివాలయ సిబ్బందికి సూచించారు. గురువారం ఆయన 115 (రామలింగేశ్వర్ నగర్,117కప్పల్ నగర్),120వ (అశోక్‌నగర్-2) సచివాలయాలను ఆకస్మిక తనిఖీలు చేశారు. హాజరు, సెలవు, మూవ్‌మెంట్ రిజిస్టర్లను పరిశీలించిన మేనేజర్,వాటి నమోదు సక్రమంగా లేకపోవడంతో అసహనం వ్యక్తం చేశారు. పనివేళల్లో సిబ్బంది ప్రజలకు తప్పనిసరిగా అందుబాటులో ఉండాలని నిర్లక్ష్యం,బాధ్యతారాహిత్యం పనికి రాదన్నారు. అనంతరం సర్వేలు చేపడుతున్న తీరు,


సచివాలయ సిబ్బందితో మాట్లాడుతున్న మేనేజర్ చిన్న రాముడు

పన్ను వసూళ్ల పురోగతిపై ఆరా తీశారు. సచివాలయ పరిధిలో గృహాలు,వాణిజ్య దుకాణాలు, పన్ను డిమాండ్ వంటి సమగ్ర సమాచారం అందుబాటులో ఉండాలని, వాటి ఆధారంగా సచివాలయ పరిధిలోని స్థితిగతులను అంచనా వేయవచ్చున్నారు. పేదరిక నిర్మూలనకు సంబంధించి పీ4 మెరుగైన ఉపాధి అవకాశాలు కల్పించుటకు సంబంధించి వర్క్ ఫ్రం హోం సర్వేలను ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిందని, వాటిని సచివాలయ సిబ్బంది పక్కా పకడ్బందీగా ప్రభుత్వం నిర్దేశించిన గడువులోగా పూర్తి చేయాలని సూచించారు. సచివాలయ సిబ్బంది మెరుగు పరచుకోవాలని హితవు పలికారు. మేనేజర్‌తో పాటు సూపరింటెండెంట్ రామక్రిష్ణ, రాఘవేంద్ర ఉన్నారు.

# ఖాతాదారుల ప్రయోజనాలు బ్యాంక్ ముఖ్య ధ్యేయం


ప్రారంభోత్సవంలో పాల్గొన్న రీజనల్ మేనేజర్, ఇతర సిబ్బంది

**బండిఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** తమ బ్యాంక్ ద్వారా ఖాతాదారుల ప్రయోజనాలే తమకు ముఖ్యమని సంతజూటూరు యూనియన్ బ్యాంక్ మేనేజర్ సీహెచ్ పవన్ తెలియజేశారు. గురువారం యూనియన్ బ్యాంక్ బ్రాంచ్ నూతన భవనాన్ని గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యూనియన్ బ్యాంక్ ఖాతాదారులకు తక్కువ సమయంలోనే క్రాప్ లోన్లు, గోల్డ్ లోన్లు, పొదుపు మహిళలకు గ్రూపు లోన్లు, ఎడ్యుకేషన్ లోన్లు, వ్యక్తిగత లోన్లు, తదితర సంబంధిత లోన్లను తమ బ్యాంక్ ద్వారా తక్కువ సమయంలోనే ఖాతాదారులకు సేవలను అందించడం జరుగుతుందని అన్నారు. తమ బ్రాంచ్ చుట్టుపక్కల గ్రామాల ప్రజలందరూ యూనియన్ బ్యాంక్ సేవలను వినియోగించుకొని ఆర్థికంగా లబ్ది చేకూర్చుకోవాలని సూచించారు. యూనియన్ బ్యాంక్ నూతన భవన ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథులుగా రీజనల్ మేనేజర్ నరసింహారావు, చీఫ్ మేనేజర్ (ఆపరేషన్స్) శేషఫణి రావు పాల్గొని నూతన భవనాన్ని ప్రారంభించారు. అనంతరం రీజనల్ మేనేజర్ నరసింహారావు మాట్లాడుతూ సంతజూటూరు యూనియన్ బ్యాంక్ దిన దినాభివృద్ధి చెందడం జరుగుతుందని, ఖాతాదారుల సంఖ్య పెంచడంతో పాటు ఖాతాదారులకు మెరుగైన సేవలు అందించడంలో యూనియన్ బ్యాంక్ ముందంజలో ఉందని అన్నారు. నూతన భవన యజమానికి మధుకు రీజనల్ మేనేజర్ నరసింహారావు కృతజ్ఞతలు తెలిపారు. నూతన భవనాన్ని తమకు అందించినందుకు సంతోషంగా ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు మల్లేశ్వరరెడ్డి, నాగేంద్రరెడ్డి, జగన్ గౌడ్, బ్యాంక్ సిబ్బంది హక్, బ్యాంక్ ఖాతాదారులు, పాల్గొన్నారు.

## విద్యార్థులకు ఓపెన్ హౌస్ కార్యక్రమం

**– కొనసాగుతున్న మహిళా దినోత్సవ వారోత్సవాలు**

**నంద్యాల అర్బన్, మేజర్‌న్యూస్ :** నంద్యాల జిల్లా పోలీస్ కార్యాలయంలో విద్యార్థినీలకు ఓపెన్ హౌస్ కార్యక్రమం నిర్వహించారు. పోలీసుల విధులు, వారు వాడే ఆయుధాలు, బాధ్యతలు, తదితర అంశాలను విద్యార్థి దశలోనే తెలుసుకోవడానికి ఓపెన్ హౌస్ కార్యక్రమం ద్రోహదం పడుతుంది. అంతర్జాతీయ మహిళా దినోత్సవ వారోత్సవాలలో భాగంగా కర్నూలు రేంజ్ డీఐజీ బోయ ప్రవీణ్, జిల్లా ఇన్‌చార్జ్ ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఆదేశాల మేరకు అడిషనల్ ఎస్పీ యుగంధర్‌బాబు సూచనలతో మహిళా పోలీస్ స్టేషన్ ఆధ్వర్యంలో జిల్లా పోలీస్ కార్యాలయంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వారోత్సవాలలో భాగంగా ఓపెన్ హౌస్ కార్యక్రమం నిర్వహించారు. పోలీసులు వాడే వివిధ పరికరాల గురించి విద్యార్థులకు వివరించారు. పోలీస్ కమ్యూనికేషన్, అడ్మిస్ట్రేషన్, సైబర్ క్రైం, పాస్‌పోస్టు, డీసీ ఆర్‌బీ, మొదలగు కార్యాలయాల పని తీరును విద్యార్థులకు



వివరించారు. పోలీస్ శాఖ మహిళల రక్షణకు అధిక ప్రాధాన్యత ఇస్తుందని, ఎల్లప్పుడు సహాయ సహకారాలు ఉంటాయని పోలీసులు అన్నారు. అత్యవసర సమయంలో హెల్ప్‌లైన్ నంబర్లకు ఫోన్ చేసి సహాయం పొందవచ్చునని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్‌వీఆర్ ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థినీలు, ఉపాధ్యాయులు, వివిధ పోలీస్ స్టేషన్ల అధికారులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయుల సీనియార్టీ జాబితాలో అసంబద్ధాలను తొలగించాలి

**ఆదోని రూరల్, మేజర్ న్యూస్ :** ఉపాధ్యాయుల సీనియార్టీ జాబితాలో అసంబద్దాలను తొలగించాలని ఎస్టీయు కర్నూలు జిల్లా అదనపు ప్రధాన కార్యదర్శి సుంకన్న పేర్కొన్నారు. గురువారం ఆదోని, కౌతాళం మండలాల ముఖ్య నాయకుల సమావేశం ఎస్టీయు ఆదోని మండల ప్రధాన కార్యదర్శి సుధాకర్ బాబు అధ్యక్షతన ఎస్టీయు భవన్‌లో జరిగింది. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ, ఉపాధ్యాయుల డిఎస్సీలో ర్యాంకులు తప్పులుగా ఉన్నాయని, ఇవేకాక అనేక అప్పులు సీనియార్టీ జాబితాలో జరిగాయని, ఆ తప్పులను వెంటనే సవారించాలని డిమాండ్ చేశారు. అనంతరం ఎస్టీయు జిల్లా కార్యదర్శి గోపాల్ మాట్లాడుతూ, 2019లో బిల్లు చేసుకొని ట్యాక్స్ కట్టిన సిపిఎస్ ఉద్యోగులందరికి డిఏ బకాయిలు చెల్లించాలని డిమాండ్‌చేశారు. ఈ సమావేశంలో ఎస్టీయు జిల్లా ఆర్థిక కమిటీ సభ్యుడు రామాంజనేయులు, కౌతాళం మండల ఉపాధ్యక్షుడు ఆంంజనేయ, తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న ఎస్టీయు నాయకులు

## 10న ఛలో విజయవాడను జయప్రదం చేయండి



**కర్నూలు రూరల్, మేజర్ న్యూస్ :** ఈ నెల 10వ తేదీన విజయవాడలో నిర్వహించనున్న బహుజన సమాజ్ వాది పార్టీ ఆద్వర్యంలో నిర్వహించనున్న మహాసదస్సుకు కార్యకర్తలు తరలివచ్చి జయప్రదం చేయాలని బిఎస్‌పి కర్నూలు నగర కన్వీనర్ రాజ్ కుమార్ అంబేద్కర్ పిలుపునిచ్చారు. గురువారం బిఎస్‌పి నగర కమిటీ ఆధ్వర్యంలో మహాసదస్సుకు సంబంధించి కరపత్రాలను స్థానిక అంబేద్కర్ భవన్‌లో ఆవిష్కరించారు. జిల్లా ఇంచార్జ్ గాడి అరుణ్ కుమార్, సీనియర్ నాయకులు వనమూలయ్యలతో కలిసి కరపత్రాలను విడుదల చేశారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ మార్చి 10న విజయవాడలో జరిగే మహాసదస్సుకు ఎస్‌సి,ఎస్‌టి,బిసి,మైనార్టీ ప్రజానీకం తరలిరావాలని పిలుపునిచ్చారు. రాజ్యాంగమే మేనిఫెస్టోగా ప్రకటించిన ఏకైక రాజకీయ పార్టీ బిఎస్‌పి అని ఆ పార్టీని బహుజనులందరు బలోపేతం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో సిటీ నాయకులు మధుకర్, సోలోమాన్, జయరాం తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థినీలకు పరీక్ష ప్యాడ్లు పంపిణీ


సన్మానం చేస్తున్న దృశ్యం

**ఆదోని, మేజర్ న్యూస్ :** పట్టణంలోని గర్ల్స్ హైస్కూల్లో రోటరీక్లబ్ ఆధ్వర్యంలో పదవ తరగతి పరీక్షలు రాసే 270మంది విద్యార్థినీలకు గురువారం పరీక్ష ప్యాడ్లు అందించడం జరిగిందని రోటరీ క్లబ్ అధ్యక్షుడు సందీప్‌రెడ్డి, సభ్యులు సునీల్‌రెడ్డి, వినోద్ జైన్, భరత్ షా, సాబీర్ బాష, హుసేన్ బాషాలు పేర్కొన్నారు. ఈ సందర్భంగా రోటరీ క్లబ్ అధ్యక్షుడు సందీప్‌రెడ్డి మాట్లాడుతూ, విద్యార్థినీలు పదవ తరగతి పరీక్షలకు ముందు సరస్వతీ పూజ చేయడం మంచి శుభ పరిణామమన్నారు. సేవా కార్యక్రమంలోభాగంగా, రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో పదవ తరగతి పరీక్షలు రాయబోతున్న విద్యార్థినీలకు పరీక్షయ ప్యాడ్లు అందించామన్నారు. పది పరీక్షల్లో గత ఏడాది 15మంది విద్యార్థినీలు 550మార్కులు సాధించి హైస్కూళ్లకు రాష్ట్ర వ్యాప్తంగా పేరు తీసుకొచ్చారని, ఈ ఏడాది పదో తరగతి పరీక్షల్లో అత్యున్నత మార్కులు సాధించాలని కోరారు. అనంతరం విద్యార్థినీలకు పరీక్ష ప్యాడ్లను అందజేశారు. ఈ కార్యక్రమంలో గర్ల్స్ హైస్కూలు హెచ్‌ఎం డిప్యూటీ డిఈఓ వెంకటరామిరెడ్డి, ఉపాధ్యాయురాలు, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

## బిజెపి మండలాధ్యక్షుడిని పరామర్శించిన జిల్లా అధ్యక్షుడు

**ఆదోని, మేజర్ న్యూస్ :** ఇటీవ హృదయ సంబంధమైన అనారోగ్యంతో మధు ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న ఆదోని పట్టణ దక్షిణ మండల అధ్యక్షుడు మహబూబ్ బాషాను కర్నూలు జిల్లా భారతీయ జనతాపార్టీ అధ్యక్షుడు రామకృష్ణ పరమహంస మధు ఆసుపత్రికెళ్ళి ఆరోగ్య విషయా లను తెలుసుకొని పరామర్శించారు. మహబూబ్ బాష త్వరగా కోలుకొని మునుపటిలా భారతీయ జనతా పార్టీ కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొనే శక్తిని దేవుడు ప్రసాదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో 18, 35వ వార్డు మున్సిపల్ కౌన్సిలర్లు చిన్న యువరాజ్, వెల్లాల లలితమ్మ, న్యాయవాది లోకేష్, రామకృష్ణ, రఘు, సంజయ్, మహేష్ నాయక్, రమేష్ ఆచారి, పాల్గొన్నారు.

## మహిళా సాధికారత పై అవగాహన


విద్యార్థినులకు అవగాహన కల్పిస్తున్న ఎస్సై

**బండి ఆత్మకూరు రూరల్, మేజర్ న్యూస్ :** అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా మహిళా సాధికారత వారోత్సవాలు భాగంగా బండి ఆత్మకూరు పోలీస్ స్టేషన్ లో కస్తూర్బా విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎస్సై జగన్మోహన్ మహిళా భద్రత, పోలీసుల విధులపై విద్యార్థులకు ఓపెన్ హౌస్ కార్యక్రమం ద్వారా అవగాహన కల్పించారు. ఓపెన్ హౌస్ కార్యక్రమం ద్వారా పోలీస్ స్టేషన్లో కమ్యూనికేషన్ విభాగంలో ఉపయోగిస్తున్న పరికరాలు, రికార్డులు, స్టేషన్ జైలు మొదలైన వాటి గురించి వివరించారు. పోలీసు సేవలు,నేరాలు అదుపు చేయడానికి తీసుకొనే చర్యలు గురించి వివరించారు. ఎఫ్ ఐ ఆర్ తయారు చేయడం, ఇన్ఫర్మేషన్ రిపోర్ట్, దర్యాప్తు విధానం గురించి విద్యార్థులకు వివరించారు. పోలీస్ స్టేషన్లో మహిళా రక్షణ కోసం పనిచేసి డెస్క్ గురించి వివరించారు. సైబర్ క్రైమ్ పై అవగాహన కల్పించి మన చుట్టుపక్కల ఏదైనా సమస్యలు ఉంటే పోలీసులకు సమాచారం తెలియజేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏఎస్ఐ అక్బర్, కస్తూరిబా టీచర్ సుమలత,విద్యార్థినిలు పాల్గొన్నారు.

## ఇఫ్తార్ విందులో ఎన్‌ఎండి. ఫయాజ్

**నంద్యాల అర్బన్, మేజర్‌న్యూస్ :** నంద్యాల పట్టణంలోని సయ్యద్‌షా నూరుల్లా ఖాద్రి మసీద్ నందు ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందులో టీడీపీ రాష్ట్ర యువ నాయకులు ఎన్‌ఎండీ ఫయాజ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఫయాజ్ మాట్లాడుతూ ఎంతో పవిత్రంగా ఉపవాసం ఉంటున్న ప్రతి ఒక్కరికి శుభాకాంక్షలు తెలిపారు. అల్లా కృప ప్రతి ఒక్కరిపై ఉండాలని ప్రత్యేక ప్రార్ధనలు నిర్వహించారు. ఉపవాస దీక్షలో పాల్గొన్న వారితో ప్రార్థనలో పాల్గొని దీక్ష అనంతరం విందులో పాల్గొన్నారు. ముస్లీం మత పెద్దలు ఫయాజ్‌ను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో అబ్దుల్ సలాం, రఫీ, 6వ వార్డు టీడీపీ ఇన్‌చార్జి పల్లె వెంకటసుబ్బయ్య, తదితరులు పాల్గొన్నారు.


ఇఫ్తార్ విందులో పాల్గొన్న ఫయాజ్

## రైతులు ప్రకృతి వ్యవసాయ వైపు..

# మొగ్గుచూపాలి..!

**నంద్యాల కల్చరల్, మేజర్‌న్యూస్ :**జిల్లాలోని రైతులు ప్రకృతి వ్యవసాయం చేసేందుకు ముందుకు రావాలని జిల్లా కలెక్టర్ రాజకుమారి పిలుపునిచ్చారు. గురువారం కలెక్టరేట్‌లోని పిజిఆర్ఎస్ హాల్‌లో రైతు సాధికారిక సంస్థ-ప్రజా భాగస్వామ్య ప్రకృతి వ్యవసాయ కార్యక్రమంలో కలెక్టర్ రాజకుమారి పాల్గొని రైతు సంఘాల సభ్యులను, రైతులను ప్రోత్సహించారు. జిల్లా వ్యవసాయాధికారి మురళీకృష్ణ, ఉద్యానవన శాఖ అధికారి నాగరాజు, జిల్లా పట్టు పరిశ్రమల అధికారి పరమేశ్వరి, కెవికె సైంటిస్ట్ బాలరాజు, డీఆర్‌డీఏ పీడీ శ్రీధర్‌రెడ్డి తదితర వ్యవసాయ, అనుబంధ రంగాల అధికారులు పాల్గొన్నారు. ఈసందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని రైతులు ప్రకృతి వ్యవసాయం వైపు మొగ్గు చూపేందుకు ముందుకు రావాలని సూచించారు. రసాయనిక ఎరువులు, క్రిమిసంహారక మందుల వల్ల సారవంతమైన భూమి విస్తారమైపోవడమే కాకుండా మనిషి ఆరోగ్యం కూడాదెబ్బతినే సందర్భాలు అనేకం ఉన్నాయని కలెక్టర్ తెలిపారు. ప్రధానంగా కిడ్నీలు, ఊపిరితిత్తులు దెబ్బతిని మానవ జీవిత కాలం త్వరగా ముగిసిపోయే అవకాశాలున్నాయన్నారు. ఆహారపు అలవాట్లు సరిగ్గా పాటించకపోతే భవిష్యత్తులో భావితరాల వారు తీవ్ర అనారోగ్య సమస్యలు ఏర్పడుతుందన్నారు. పూర్వపు రోజుల్లో మట్టి పాత్రల్లో ఆహార పదార్థాలు వండి సేవించే వారని ప్రస్తుత రోజుల్లో ప్రెషర్ కుక్కర్‌లో ఆహార పదార్థాలు వండడం వల్ల మెటల్ నెమ్మదిగా ఆహార పదార్థాల్లో చేరి ఆరోగ్యం తీవ్ర ప్రభావం చూపుతుందన్నారు. ప్రకృతి వ్యవసాయంలో శ్రమ అధికంగా ఉన్నప్పటికీ తక్కువ పెట్టుబడితో పంటలు పండించుకుని అవకాశం ఉంటుందని రైతులు ప్రకృతి వ్యవసాయాన్ని అనుసరించే స్థాయికి రావాలని సూచించారు. ప్రకృతి వ్యవసాయం ద్వారా పండించిన పంటలకు వేల్యూ ఎడిషన్ జత చేసి బ్రాండింగ్‌తో మార్కెటింగ్ సౌకర్యం కలిగిస్తే అధిక లాభాలు ఉన్నాయని కలెక్టర్ తెలిపారు. రానున్న రోజుల్లో నాణ్యమైన ఉత్పత్తులతో పాటు బ్రాండింగ్ ఇవ్వగలిగే స్థాయికి జిల్లా రైతులు రావాలని కలెక్టర్ సూచించారు. జిల్లాలోని 1633 అంగన్‌వాడీ కేంద్రాలు, 86 సంక్షేమ వసతి గృహాల ఆవరణలో కిచెన్‌గార్డులు ఏర్పాటు చేసి ఆకుకూరలు పెంచి ఆహార పదార్థాల్లో వినియోగించేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. నంద్యాలను ప్రకృతి వ్యవసాయ జిల్లాగా మార్చేందుకు వ్యవసాయ, అనుబంధ రంగాల అధికారులు, సిబ్బంది కృషి చేయాలన్నారు. అనంతరం ప్రకృతి వ్యవసాయంపై అధికారులు, శాస్త్రవేత్తలు వ్యవసాయ విధానాల పద్ధతులపై అవగాహన కల్పించారు. ప్రకృతి వ్యవసాయాన్ని అనుసరిస్తున్న రైతులు బాల మద్దిలేటి, వెంకటేశ్వర్లు, మార్తమ్మ మాట్లాడుతూ ప్రకృతి వ్యవసాయంలో దేశవాళీ వరి విత్తనాల్లో ఎన్నో పోషక విలువలు ఉన్నాయన్నారు. పిల్లాయి సాంబ, పొంగారు రైస్, మైసూర్ మల్లిక చిట్టి, చిట్టి ముత్యాలు, కాలనమ్మ, శివుని సాంబ తదితర పదిరకాల దేశవాళీ విత్తనాల గురించి రైతులకు వివరించారు. జిల్లాలో విలేజ్ మాల్ ఏర్పాటు చేస్తే అన్ని రకాల విత్తనాలు రైతులకు అందుబాటులో ఉంచేందుకు సిద్ధంగా ఉన్నట్లు వారు తెలిపారు. అంతకు ముందు ఆవరణలో ఏర్పాటు చేసిన ప్రకృతి వ్యవసాయ ఉత్పత్తులను కలెక్టర్ పరిశీలించారు.

**మహిళా సాధికారతకు నిర్దేశించిన లక్ష్యాలపై దృష్టి పెట్టండి :**మహిళా సాధికారతే ధ్యేయంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రవేశపెట్టిన పథకాల లక్ష్యసాధనలో కుంటుపడితే ఉపేక్షించేది లేదని జిల్లా కలెక్టర్ రాజకుమారి స్పష్టం చేశారు. గురువారం కలెక్టరేట్‌లోని సెంటినరీ హాలులో డీఆర్‌డీఏ శాఖ ద్వారా అమలయ్యే కార్యక్రమాల ప్రగతిపై కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈసందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ అన్ని పారామీటర్ల సంక్షేమ పథకాల లక్ష్య సాధనలో పూర్తిస్థాయి దృష్టిపెట్టి జిల్లా ముందంజలో ఉండేలా కృషి చేయాలని ఏపీఎం, సీసీలను కలెక్టర్ ఆదేశించారు. ఈనెల మూడవ వారంలో రాష్ట్ర ముఖ్యమంత్రిచే కలెక్టర్ కాన్ఫరెన్స్ ఉండనుందని లక్ష్య సాధనపై ప్రత్యేక దృష్టి సారించి జిల్లా మెరుగైన స్థానంలో ఉండేలా కృషి చేయాలన్నారు. కేంద్ర ప్రభుత్వ పథకాలైన లఖ్ పతి దీదీ, డ్రోన్ దీదీ లాంటి కార్యక్రమాల్లో ఎట్టి పరిస్థితుల్లో వెనుకంజలో ఉండకూడదన్నారు. రానున్న పదిరోజుల్లో కలెక్టర్స్ కాన్ఫరెన్స్ ఉన్న నేపథ్యంలో రాష్ట్రస్థాయిలో ఏ అంశాల మీద సమీక్ష చేస్తారో సంబంధిత అంశాలపై సమీక్ష నిర్వహిస్తానని కలెక్టర్ తెలిపారు. స్వయం సహాయక సంఘాల సభ్యులు ఏదైతే రుణం తీసుకుంటారో తిరిగి చెల్లించిన మొత్తాన్ని బుక్ కీపర్స్ సజావుగా నమోదు చేసేలా చర్యలు తీసుకోవాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టి ప్రతినెల మూడవ శనివారం నిర్వహిస్తున్న స్వర్ణాంధ్ర-స్వచ్ఛంధ్ర కార్యక్రమంలో ధ్యేయం సహాయ సంఘాల మహిళలు తప్పనిసరిగా హాజరై పరిశుభ్రత కార్యక్రమంలో పాల్గొనేలా చర్యలు తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో డీఆర్‌డీఏ పీడీ శ్రీధర్‌రెడ్డి, ఏపీఎంలు తదితరులు పాల్గొన్నారు.



పండించిన పంటల స్టాళ్ళను పరిశీలిస్తున్న కలెక్టర్ రాజకుమారి




పంటల పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న కలెక్టర్, వ్యవసాయాధికారులు

## శ్రీ రాఘవేంద్రులకు సాహిత్యం,

# సంఘసేవలే ప్రీతిపదం

- దేశ ప్రజలకు శ్రీ గురురాయలు ఆశీర్వాదాలుంటాయి
- కనులపండువగా రాఘవరాయుల ఆరాధన వేడుకల్లో .. పీఠాధిపతులు

**మంత్రాలయం రూరల్, (ఎమ్మిగనూరు , మేజర్‌న్యూస్ ప్రతినిధి) :** భక్తుల పాలిట కల్పతరువు శ్రీ గురు సార్వభౌముడిగా మంత్రాలయంలోని శ్రీమఠంలో పూజలు అందుకుంటున్న శ్రీ రాఘవేంద్ర స్వాములకు సంగీతం, సాహిత్యం,సంఘసేవలు ఎంతో ప్రీతిపధమని శ్రీ రాఘవేంద్ర స్వాముల కొలువైన శ్రీ మఠం పీఠాధిపతులు శ్రీ సుభుదేంద్రతీర్థులు పేర్కొన్నారు. గురువారం శ్రీ గురుదేవుని 430వ వర్ధంతి వేడుకలలో బాగంగా చివరిరోజు శ్రీమఠం అంతా భక్తజన సందోహంగా కనువిందు చేసింది. తుంగభద్ర తీరం అంతా రాగవేంద్రుల నామస్మరణతో గోవిందా అంటూ మారు మ్రోగింది.. ఎంతో అత్యంత వైభవంగా జరిగిన ఉత్సవాల్లో స్వాముల వారి బృందావనానికి విశిష్ట పూజలు జరిపారు, శ్రీ మఠం పీఠాధిపతుల చేతుల మీదుగా స్వాముల వారి మూల బృందావనానికి పంచామృతాభిషేకం చేపట్టారు. శ్రీ మఠం ప్రాంగణంలో స్వాములవారి ఉత్సవ విగ్రహాన్ని భక్తులకు కనువిందు కలిపిస్తూ నవరత్న రథంపై దర్శనబాగ్యం అందించారు. గురు నామస్మరణతో రథోత్సవం ఎంతో వైభవంగా సాగింది. అనంతరం బృందావన ప్రతిమతో చేపట్టి పల్లకోత్సవం సభలో పీఠాదిపతులు భక్తులను ఉద్దేశించి మాట్లాడుతూ రెండు తెలుగు రాష్టాలతో పాటు, కర్ణాటక, తమిళనాడు, మహారాష్ట్ర ప్రాంతాల్లో శ్రీ రాఘవుని భక్తులు ఎంతో ఉత్సాహంగా ఈ ఉత్సవాల్లో పాల్గొని విజయవంతం చేశారన్నారు. ఈ సందర్భంగా శ్రీ మఠం పీఠాధిపతులు శ్రీ సుభుదేంద్ర తీర్థుల చేతులమీదుగా జ్యోతి ప్రజ్వలన చేసి నాధాహారం కార్యక్రమం ప్రారంభించారు. ఈ వేడుకల్లో సంగీత కళాకారులు, నాదానామన సేవను భక్తులు మద్య భక్తి శ్రద్ధలతో అర్పించారు. ఈ కార్యక్రమంలో శ్రీ మఠం సిబ్బంది పాల్గొన్నారు.



## నీటి కొరత రానివ్వొద్దు..వేసవి వస్తోంది అప్రమత్తంగా ఉండండి

- అధికారులకు కోట్ల దిశా నిర్ధేశం

**ప్యాపిలి మేజర్ న్యూస్:** రాబోయే వేసవికాలాన్ని దృష్టిలో పెట్టుకొని తాగు నీటి సమస్య తలెత్తకుండా చూడాల్సిన బాధ్యత అధికారులపై ఉందని డోన్ ఎమ్మెల్యే కోట్లజయ ప్రకాష్ రెడ్డి స్పష్టం చేశారు. గురు వారం పట్టణంలోని ఆర్ అండ్ బి అతిథి గృహంలో అధికారులతో సమావేశా న్ని నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారులను ఉద్దేశిం చి కోట్ల మాట్లాడుతూ గ్రామాల్లో నీటి కొరతకు సంబంధించి ఫిర్యా దులు వస్తే సహించేది లేదని సమస్యలు ఉంటే ప్రత్యామ్నాయ ఏర్పా ట్లు చేసుకో వాలని సూచించారు. అదే విధం గా గ్రామాల్లో అవాంఛనీయ సంఘ టనలు జరగకుండా పోలీసులు చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో శ్రీనివాసరావు,ఆర్. డబ్ల్యూ ఎస్.డి. ఇ.రమేష్ కుమార్ రెడ్డి,పి. ఆర్. ఏ. ఇ. ప్రభాకర్ రెడ్డి, ఆర్డబ్ల్యూఎస్.ఏ. ఇ.మనోహర్, ఈ. ఓ.ఆర్.డి. బాలకృష్ణ ,ఈ. ఓ. శివకుమార్ గౌడ్, మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ రాజనారాయణమూర్తి, ముస్లిం మైనారిటీ నాయకులు ఖాజాపీరా, బత్తుల రమేష్ రెడ్డి,ఆర్ ఇ.నాగరాజు,తొప్పల శ్రీనివాసులు, గుడిపాడు వెంకటరెడ్డి, నడిగడ్డ నాగేంద్ర, గొల్ల రామ్మోహన్ యాదవ్, గండికోటపెద్ద రామాంజనేయులు, గార్లదిన్నె సుధాకర్, ఏనుగు మర్రి రాము,కడితం ప్రతాపరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



అధికారులతో సమావేశం నిర్వహిస్తున్న కోట్ల సూర్య ప్రకాష్ రెడ్డి.

# అంగరంగ వైభవంగా గంజహాల్లి ఉరుసు





పూజలు అందకుంటున్న స్వామి వారి జీవసమాధి

- 2 లక్షల మందికి పైగానే ఉరుసులో పాల్గొన్న భక్తులు

**గోనెగండ్ల, మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని గంజహాల్లి గ్రామంలో వెలసిన మహత్మ బడేసాహెబ్ ఉరుసు మహోత్సవం గురు వారం అంగరంగ వైభవంగా కన్నుల పండుగ సాగింది. తెల్లవారు జామున స్వామివారికి పీఠాధిపతులు గంధం తీసుకువెళ్లిన తరువాత ఉరుసు ఉత్సవాలు ప్రారంభమ య్యాయి. ఉరుసు సందర్భంగాఉదయం నుండే భక్తులు అధిక సంఖ్యలో హజరై ప్రత్యేక ప్రార్ధనలు నిర్వహించి మొక్కులు తీర్చుకున్నారు. దాదా పు 2 లక్షల మందికి పైగానే ఉరుసు కార్యక్ర మానికి భక్తులు హజరయ్యరని నిర్వాహకులు తెలుపుతున్నారు. పలు రాజకీయ పార్టీల నాయకులు స్వామి వారికి ప్రత్యేక ప్రార్ధనలు నిర్వహించారు. మహిళలకు, పురుషులకు ప్రత్యేక క్యూలైన్లు ఏర్పాటు చేశారు.

**మహిళలను ఆకట్టుకున్న మట్టిగాజుల, బొమ్మల దుకాణాలు అంగళ్లు:** ఉరుసులో మహిళలను, పిల్లలను, మట్టిగాజుల అంగళ్లు, బొమ్మల అంగళ్లు ఆకట్టుకున్నాయి. స్వామివారి దర్శనం అనంతరం అంగళ్ల దగ్గరే మహిళలు పెద్ద ఎత్తున గుమి గూడి గాజులను, బొమ్మల ను విక్రయించారు. గ్రామీణా ప్రాంతా ల్లో జాతరలు, ఉరుసులు అంటే జనంలో ఎంతో క్రేజ్ ఉంటుంది. అందుచేత యువకు లు, పిల్లలు, పెద్ద ఎత్తున ఉరుస కార్యక్ర మానికి హజరయ్యారు. అలాగే రంగురాట్నా లు కూడ పిల్లలను విశేషంగా ఆకట్టుకున్నాయి.

**గట్టి పోలీస్ బందోబస్తు:** ఉరుసులో ఎలాంటి అవాంచనీయ సంఘటనలు చోటుచేసుకోకుం డా గోనెగం డ్ల సీఐ గంగాధర్ ఆధ్వర్యంలో గట్టి బందోబస్తు నిర్వహించారు. ఆర్టీసీ బస్సు లు, ఆటోలు, ట్రాక్టర్లు, ద్విచక్రవాహనాల రాక పోకలకు ఇబ్బంది లేకుండా పోలీసులు అన్ని జాగ్రత్తలు తీసుకున్నారు. మద్యం సేవించి అల్లర్లకు పాల్పడకుండా మందుబా బులకు గట్టి హెచ్చరికలు జారీ చేశారు. చిల్లర దొంగ తనాలు చేసే దొంగల పై ప్రత్యేక నిమా ఏర్పా టు చేశారు. ముగ్గురు సీఐలు, తొమ్మిదిమంది ఎస్ఐలు దాదాపు 160 మంది పోలీసులు విధులు నిర్వహించారు. దీంతో వ్యాపారాలు సజావుగా సాగడంతో వ్యాపారులు పోలీసు లకు ధన్యవాదాలు తెలిపారు.

## మహిళలు తలుచుకుంటే సాధించలేనిది ఏదీ లేదు




మహిళా దినోత్సవ వేడుకల్లో బాలలత,అధ్యాపకులు,విద్యార్థినీలు

**కల్లూరు, మేజర్ న్యూస్ :** మహిళలు తలుచుకుంటే సాధించలేనిది ఏదీ లేదని సిఎస్‌బిఐఎఎస్ అకాడమీ డైరెక్టర్, ఫార్మర్ డిప్యూటీ డైరెక్టర్ మినిస్ట్రీ ఆఫ్ డిఫెన్స్ మాలవరపు బాలలత అన్నారు. గురువారం నగరంలో స్థానిక రవీంద్ర మహిళా ఇంజనీరింగ్ కళాశాలలో ముగ్ధ-2025 మహిళా దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్బంగా ఆమె మాట్లాడుతూ మహిళలు గొప్ప ఆశయాలు నిర్ణయించుకోవాలని, ఆశయాల కోసం పగలు,రాత్రి కష్టపడాలన్నారు. విద్యార్థులు స్కిల్ ఎంహాన్స్మెంట్,కమ్యూనికేషన్స్ స్కిల్స్,న్యూ లాంగ్వేజెస్ మరియు కార్పొరేట్ స్కిల్స్‌లను రోజు వారి దినచర్యలో చేర్చుకోవాలన్నారు. మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని ఈ కార్యక్రమాలను చేపట్టడం పట్ల బాలలత తన సంతోషాన్ని వ్యక్తం చేసి కాలేజీ యాజమాన్యాన్ని ప్రిన్సిపల్ డాక్టర్ కెఈ శ్రీనివాసమూర్తిని, అధ్యాపకులను అభినందించారు. ఈ కార్యక్రమం వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ ఉషశ్రీ ఆద్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు, విద్యార్థినీలు పాల్గొన్నారు.

## బిజినవేములలో వైభవంగా ధ్వజ స్తంభ ప్రతిష్ట

- విగ్రహాల ప్రతిష్టా కార్యక్రమంలో పాల్గొన్న మాండ్ర
- మాండ్రను సన్మానించిన సర్పంచ్ రవి యాదవ్



**నందికొట్కూరు రూరల్ మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని బిజినవేముల గ్రామం లో గురువారం విగ్రహాల ప్రతిష్టా లో భాగంగా వేద పండితులు శాస్త్రోకంగా ధ్వజస్తంభ ప్రతిష్ట కార్యక్రమం భారీ జనం మధ్య అంగరంగ వైభవంగా జరిగింది. శ్రీ గణపతి సహిత, శ్రీలక్ష్మీ సత్యనారాయణ స్వామి, శ్రీ సీతా లక్ష్మణ హనుమ సమేత,శ్రీ రామచంద్రస్వామి, హనుమత్ ధ్వజ, వృషభ ధ్వజ, ఆలయ శిఖర సహిత, శ్రీ వీరాంజనేయ స్వామి, శ్రీరాధా కృష్ణ, వీరబ్రహ్మేంద్ర స్వాముల ప్రతిష్టా మహోత్సవ పూజా కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ రవి యాదవ్ తో పాటు నంద్యాల పార్లమెంట్ టిడిపి ఇంచార్జ్ మాండ్ర శివానందరెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ముందుగా శ్రీ రాధాకృష్ణ, ఆంజనేయ స్వామిలకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం గ్రామ సర్పంచ్ రవి యాదవ్ ,మాండ్ర శివానందరెడ్డి కి శాలువా కప్పి జ్ఞాపికను అందజేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి సీనియర్ నాయకులు మాండ్ర సురేంద్రనాథ్ రెడ్డి, మిడ్తూర్ మండల టిడిపి కన్వీనర్ కాతా రమేష్ రెడ్డి , నందికొట్కూరు 2 వార్డ్ కౌన్సిలర్ మొల్ల జాకీర్ హుస్సేన్ ,గ్రామ టిడిపి నాయకులు మద్దిలేటి, రమేష్ రెడ్డి, సురేష్ నాయకులు తదితరులు పాల్గొన్నారు. ధ్వజస్తంభ ప్రతిష్ట సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పట్టణ సీఐ ప్రవీణ్ కుమార్ రెడ్డి , నందికొట్కూరు ఎస్సై చంద్రశేఖర్ ఆధ్వర్యంలో భారీ పోలీసు బందోబస్తు నిర్వహించారు.

## ఈనెల 8న జూనియర్ జూడో క్రీడాకారుల ఎంపిక

**నంద్యాల అర్బన్, మేజర్‌న్యూస్ :** ఈనెల 8వ తేదీన నంద్యాల జిల్లా జూడో అసోసియేషన్ ఆధ్వర్యంలో పద్మావతినగర్ స్టేడియం నందు జూనియర్ జూడో క్రీడాకారుల ఎంపిక ఉంటుందని నంద్యాల జిల్లా జూడో అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు నిమ్మకాయల సుధాకర్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ ఎంపికలో పాల్గొనే వారు వయస్సు ధృవీకరణ పత్రం, ఆధార్ కార్డు తీసుకొని రావాలని అన్నారు. బాలురు, బాలికలకు 15 సంవత్సరాలు పైన ఉండి 21 సంవత్సరాల లోపు ఉండాలని అన్నారు. 2005 నుంచి 2010 మధ్యన జన్మించి ఉండాలని అన్నారు. ఎంపికైన క్రీడాకారులు మార్చి 15, 16వ తేదీల్లో విజయవాడ ఐజీఎంసీ స్టేడియం నందు రాష్ట్ర స్థాయి పోటీల్లో పాల్గొంటారని అన్నారు. ఇతర వివరాల కోసం 9703803114, 9704098059 నంబర్లకు సంప్రదించాలని వారు కోరారు.




- నిన్న పూల అంగళ్లు దగ్ధం..
- నేడు ఏం జరుగుతుందోనన్న భయాందోళన..?

## వరస సంఘటనలతో.. బెంబేలుతున్న చాగలమర్రి

**చాగలమర్రి, మేజర్ న్యూస్ :** నంద్యాల జిల్లాకు చివరి మండలం అయినటువంటి చాగలమర్రి లో వరుస సంఘటనలతో భయాందోళనకు, గురవుతున్నారు. చాగలమర్రి టౌన్ నిత్యము వ్యాపారాలతో కళకళలాడుతుండేది, అయితే ఒక నెల వ్యవధిలోనే పలు సంఘటనలు చోటు చేసుకోవడంతో భయాందోళనకు గురి కావాల్సి వస్తుంది. గురువారం తెల్లవారిన తర్వాత చాగలమర్రి లోని సెట్టివీడు బస్టాండు మన గ్రోమోర్ ఎదురుంగా ప్రాంతంలో పాతబడిన బైకులు కాలిపోయాయి. ఈ బైకులు ఆకతాయిలు చేసిన పనా లేక కావలసి చేసేదా అనేది అర్థం కావడం లేదు. గత వారంలో పూల అంగళ్లు దగ్ధం కాగా, ఇంతకుముందు రెండు వారాల క్రితం స్మశానములోని సమాధులపై ఉన్న సిలువలను పగలగొట్టడం ఇలాంటి వర్ష సంఘటనను చూసి ప్రజలు భయాందోళనకు గురవుతున్నారు. చాగలమర్రిలో నిఘా నేత్రాలు ఉన్నప్పటికీ ఈ సంఘటనలు నిత్యం జరుగడము కోసమెరుపు..



గత నెలలో సమాధులను ధ్వంసం చేసిన దృశ్యం ( ఫైల్ ఫోటో )

## మహిళలు అన్ని రంగాల్లో రాణించాలి

- మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని ఉద్యోగిణులకు క్రీడా పోటీలు

**కర్నూలు స్పోర్ట్స్, మేజర్ న్యూస్ :** అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని కర్నూలు నగర వ్యాప్తంగా మహిళా ఉద్యోగిణులకు క్రీడాపోటీలు నిర్వహించారు. కర్నూలు కలెక్టరేట్‌లోని సునాయాన ఆడిటోరియం వెనుక ఉన్న స్థలంలో మహిళలకు క్రీడా పోటీలను ఏర్పాటు చేశారు. అదేవిధంగా కర్నూలు మెడికల్ కళాశాల ఆవరణలో ఏపి ప్రభుత్వ ఉద్యోగుల సంఘం మహిళా విభాగపు ఆద్వర్యంలో క్రీడా పోటీలను నిర్వహించారు. మహిళా ఉద్యోగిణులు ఉదయం నుంచి సాయంకాలం వరకు ఎంతో ఉత్సాహంగా క్రీడా పోటీల్లో పాల్గొన్నారు.

**మహిళలు అన్ని రంగాల్లో రాణించాలి : డిప్యూటీ స్పెషల్ కలెక్టర్,డిఆర్ఓ** మహిళలు అన్నిరంగాల్లో రాణించినప్పుడే దేశ అభివృద్ధి జరుగుతుందని డిప్యూటీ స్పెషల్ కలెక్టర్ ప్రసన్న లక్ష్మీ, డిఆర్ఓ వెంకట నారాయణమ్మలు పిలుపునిచ్చారు. గురువారం మావవతా స్వచ్ఛంధ సంస్థ, ఏపిజెఏసి మహిళా విభాగం సంయుక్త ఆద్వర్యంలో కలెక్టరేట్ లోని మహిళా ఉద్యోగిణులకు క్రీడా పోటీలు నిర్వహించారు. ఈ సందర్బంగా ఆమె మాట్లాడుతూ మహిళలు తమ ప్రతిభను చాటుతూ ప్రపంచ వ్యాప్తంగా భారతీయ స్త్రీ శక్తిని చాటి చెబుతున్నారన్నారు. అనంతరం ఉద్యోగిణులు వివిధ క్రీడల్లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ వైద్యశాల పరిపాలనా. దికారి సింధూ సుబ్రమణ్యం,మానవతా స్వచ్ఛంధ సంస్థ కన్వినర్ యాని ప్రతాప్, ఏపిజేఏసి అమరావతి ప్రధాన కార్యదర్శి సహేర భాను పాల్గొన్నారు.



పోటీలను ప్రారంభిస్తున్న డిఆర్ఓ వెంకట నారాయణమ్మ



పోటీలను ప్రారంబిస్తున్న కెఎంసి ప్రిన్సిపల్ చిట్టి నరసమ్మ

**కలిసికట్టుగా విధులు నిర్వహిద్దాం : కెఎంసి ప్రిన్సిపల్ చిట్టి నరసమ్మ** మహిళా ఉద్యోగులమంతా కలిసికట్టుగా విధులను సమర్తవంతంగా నిర్వహిస్తూ తాము ఎంచుకున్న రంగానికి వన్నె తీసుకొద్దామని కర్నూలు మెడికల్ కళాశాల ప్రిన్సిపల్ చిట్టి నరసమ్మ అన్నారు. ఏపి ప్రభుత్వ ఉద్యోగుల సంఘం ఆద్వర్యంలో మహిళా వైద్య సిబ్బందికి పలు క్రీడాంశాలలో పోటీలను నిర్వహించారు. ఏపిజిఈఏ మహిళా విభాగపు అధ్యక్షురాలు సావిత్రిభాయి తదితరులు పాల్గొన్నారు.

## హెచ్ఐవి వ్యక్తుల పట్ల అసమానతలు రూపుమాపాలి

- జిల్లా న్యాయ సేవాధికార సంస్థ జడ్జి లీలా వెంకట శేషాద్రి




**కల్లూరు, మేజర్ న్యూస్ :** హెచ్ఐవితో జీవిస్తున్న వ్యక్తులు సమాజంలో ఇతర వ్యక్తులలాగానే అన్ని హక్కులు కలిగి ఉంటారని జిల్లా న్యాయ సేవ సాధికార సంస్థ జడ్జి లీలా వెంకట శేషాద్రి తెలిపారు. వైద్య ఆరోగ్య శాఖలోని జిల్లా ఎయిడ్స్ నివారణ మరియు నియంత్రణ విభాగం ఆద్వర్యంలో హెచ్ఐవితో జీవిస్తున్న వ్యక్తుల పట్ల సమాజంలో ఉన్న వివక్షను రూపుమాపేందుకు ఉద్దేశించిన సహపంక్తి అల్పాహార విందు కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా విచ్చేసి ప్రసంగించారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ భారత రాజ్యాంగం దేశ ప్రజలందరికి సమాన హక్కులు,అవకాశాలు కల్పించిందని, ఏ కారణం చేతనైనా ఎవరినైనా వివక్షకు గురి చేయడం చట్ట రీత్య నేరమని తెలిపారు. బాధితులు ఎవరైనా న్యాయ సహాయం కొరకు జిల్లా న్యాయ సేవాసాధికార సంస్థను సంప్రదించవచ్చునని వారికి అవసరమైన న్యాయ సహాయం ఉచితంగా అందచేసేందుకు న్యాయ సేవ సాదికార సంస్థ ఉందని తెలిపారు. అలాగే హెచ్ఐవితో జీవిస్తున్న వ్యక్తులెవరైనా ఏదైన న్యాయపరమైన సహాయం కొరకు నేస్తం పాజిటివ్ నెట్‌వర్క్ వారి ద్వారా న్యాయ సేవ సాధికార సంస్థను సంప్రదించవచ్చునని తెలియజేశారు. హెచ్ఐవితో జీవిస్తున్న వ్యక్తులకు దాతల సహకారంతో న్యూట్రిషన్ కిట్లను జిల్లా లెప్రసి,ఎయిడ్స్ మరియు క్షయ నియంత్రణ అధికారి డా. బాస్కర్‌తో కలిసి పంపిణీ చేశారు. అంతకుముందు జిల్లాలోని వైద్య,ఆరోగ్య శాఖ,మహిళా శిశు సంక్షేమ శాఖ,సోషల్ వెల్ఫేర్ శాఖ అధికారులు హెచ్ఐవితో జీవిస్తున్న వ్యక్తులతో కలిసి అల్పాహారం స్వీకరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా న్యూక్లియస్ వైద్యాధికారి డా మల్లికార్జునరెడ్డి,ఎయిడ్స్ నియంత్రణ క్లస్టర్ ప్రోగ్రాం మేనేజర్ వెంకట రత్నం తదితరులు పాల్గొన్నారు.

సూర్య
శుక్రవారం | 07 మార్చి 2025

# ఆరవతరగతి ప్రవేశాలకు దరఖాస్తుల ఆహ్వానం



**సి.బెళగల్ మేజర్ న్యూస్ :** మండలంలో ఏపీ మోడల్ స్కూల్ లో అరవ తరగతి ప్రవేశాలకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నామని ప్రిన్సిపాల్ వంశీ మోహన్ గురువారం ప్రకటన ద్వారా తెలిపారు. 2025-26 విద్యా సంవత్సరానికి గాను ఆరవతరగతి ప్రవేశాలకు దరఖాస్తులు ఆహ్వానిస్తునట్టు ప్రిన్సిపాల్ తెలిపారు. అందుకు ఆన్లైన్ నమోదు చేసుకువాలని, అందుకు ఫిబ్రవరి 25 నుండి మర్చి 31 వరకు ఆన్లైన్ నందు నమోదు చేసుకోవాలని తెలిపారు. ఏప్రిల్ 20 న ఉదయం 10:00గంటల నుండి 12:00 గంటల వరకు స్థానిక సి.బెళగల్ మోడల్ స్కూల్ నందు పరీక్ష నిర్వహించబడునని ఈ అవకాశాని మండల విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ వంశీ మోహన్ తెలిపారు.

# ముదిగేడు గ్రామంలో త్రాగునీటి సమస్యను తీర్చండి సారూ..

**సంజామలమేజర్,న్యూస్ః** సంజామల మండలం ముదిగేడు గ్రామంలో ఉన్న త్రాగునీటి సమస్య గత కొద్ది కాలంగా నీటి సమస్య పరంగా ముదిగేడు గ్రామస్తులు చాలా అవస్థలు పడుతున్నారు. కావున బి.సి , ఎస్సీ కాలనీకి త్రాగునీరు, కుళాయిలకు నీరు సరఫరా అందలేదని గత మూడు నెలల కిందట ఒకసారి తర్వాత మళ్లీ ఒకసారి మూడు నెలలకు ఒకసారి మా బిసీ, ఎస్సీ కాలనీకి నీరు సరఫరా కావడం లేదని మా కాలనీ వారు చాలా ఇబ్బంది పడుతున్నారని ఎస్సీ, బి.సి కాలనీ వారు అందరూ కలిసి రెండు సార్లు పంచాయితీ సెక్రెటరీ అర్జీ అందజేశారు. కానీ గ్రామంలో ఉన్నటువంటి పెద్దలు , గ్రామ సెక్రెటరీకి అర్జీ అందజేశారు కానీ ఎలాంటి స్పందన లేదు. సంజామల మండల అధికారులు ముదిగేడు గ్రామ నీటి సమస్యను త్వరగా పరిష్కరిస్తారని గ్రామస్తులు ఎదురు చూస్తున్నారు.



ఖాళీ బిందెలతో నీటి కోసం ఎదురు చూస్తున్న ప్రజలు

# లింగనిర్ధారణపై ప్రకటనలు ఇస్తే చర్యలు తప్పవు

**:- డిఎంఅండ్‌హెచ్ఓ శాంతికళ**

**కర్నూలు క్రైం, మేజర్ న్యూస్ :** జిల్లా పరిధిలోని ప్రైవేటు ఆసుపత్రులు,నర్సింగ్ హోంలు,డయాగ్నోస్టిక్ సెంటర్లు లింగనిర్ధారణపై వాణిజ్య ప్రకటనలు ఇస్తే చర్యలు తప్పవని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి పి శాంతికళ గురువారం ఓ ప్రకటనలో తెలిపారు. లింగనిర్ధారణ పరీక్షలను ప్రోత్సహించేలా గోడపత్రికలు అంటించినా,హోర్డింగులు పెట్టినా వాణిజ్య ప్రకటనలు చేసినా పిసి అండ్ పిఎన్‌డిటి చట్ట ప్రకారం నిర్వాహకులపై చర్యలు తీసుకుంటామన్నారు. ఎవరైనా నిబంధనలు అతిక్రమిస్తే 3నుండి 5సం॥ల జైలు శిక్ష, రూ. 50వేలు నుండి రూ. 1లక్ష వరకు జరిమాన విధిస్తామని శాంతికళ పేర్కొన్నారు.



# నిరుపేద ముస్లింలకు కిట్లు పంపిణీ



పంపిణీ చేస్తున్న కమిషనర్

**ఎమ్మిగనూరు టౌన్, మేజర్ న్యూస్ :** పవిత్ర రంజాన్ మాసం సందర్భంగా ఎస్ డిపిఐ ఆధ్వర్యంలో నిరుపేద ముస్లింలకు సేహరి కిట్ కానుక ను మున్సిపల్ కమిషనర్ గంగిరెడ్డి చేతుల మీదుగా పంపిణీ చేశారు. నిరుపేద ముస్లింలకు ఒక నెలకు సరిపడ సరుకులు 3 వేల రూపాయలు 30 కిట్ పంపిణీ చేయడం జరిగిందన్నారు. సిపిఐ పట్టణ కార్యదర్శి రంగన్న, ప్రభుత్వ ఖాజి హాఫిజ్ అతా ఉల్లాహ్, ఎస్ డిపిఐ జిల్లా అధ్యక్షులు అబ్దుల్ షూకూర్, టౌన్ ప్రసిడెంట్ హుస్సేన్ భాష తదితరులు పాల్గొన్నారు.

# మారీ టైమ్ బోర్డు ఛైర్మెన్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన మంత్రి బి.సి

**బనగానపల్లెమేజర్,న్యూస్ః**

తెలుగుదేశం పార్టీ 1వ జోన్ ఇంచార్జి మరియు రాష్ట్ర కార్యనిర్వహణ కార్యదర్శి మారిటైమ్ బోర్డు ఛైర్మెన్ దామచర్ల సత్యకు రాష్ట్ర రోడ్లు భవనాల శాఖా మంత్రి బి.సి జనార్ధన్ రెడ్డి పూల బొకేను అందజేసి జన్మదిన శుభాకాంక్షలను తెలిపి వారు ఆయురారోగ్యాలతో సుఖ సంతోషాలతో ఉండాలని తెలిపారు.



పూల బొకేను అందజేస్తున్న దృశ్యం

# అనుమానంతో భార్యను చంపిన భర్త



మనోహరమ్మ (ఫైల్ ఫోటో)

**కొలిమిగుండ్లమేజర్,న్యూస్ః** కొలిమిగుండ్ల మండలం బెలుం సింగవరం గ్రామంలో గురువారం మధ్యాహ్నం 3ః30 గంటలకు బిజ్జం చిన్న వెంకట రామిరెడ్డి చెడు వ్యసనాలకు బానిసై మరియు భార్యపైన అనుమానంతో తన భార్య బిజ్జం మనోహరమ్మ (37)ను రోకలి బండతో తలపై కొట్టడంతో తలకు తీవ్రమైన గాయం కావడంతో బనగానపల్లె ప్రభుత్వాసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ కోలుకోలేక చనిపోయిందని కొలిమిగుండ్ల సి.ఐ మద్దినేని రమేష్ బాబు తెలిపారు. విషయం తెలుసుకున్న ఆళ్లగడ్డ డి.ఎస్.పి ఘటనాస్థలానికి చేరుకొని పరిశీలించారు. కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు సి.ఐ మద్దినేని రమేష్ తెలిపారు.

# దద్దనాల ప్రాజెక్టును సందర్శించిన బి.సి రాజారెడ్డి

**బనగానపల్లెరూరల్,న్యూస్ః** పడమటిపల్లెల జల వరప్రదాయిని దద్దనాల ప్రాజెక్టును బనగానపల్లె పట్టణ మాజీ సర్పంచ్ బి.సి రాజారెడ్డి సందర్శించారు. బనగానపల్లె మండలం పాతపాడు గ్రామ సమీపంలోని దద్దనాల ప్రాజెక్టును గురువారంనాడు బి.సి రాజారెడ్డి సందర్శించి ఎత్తిపోతల పథకాన్ని పరిశీలించారు. ప్రస్తుతం ప్రాజెక్టులో ఎంత మేరకు నీరు నిల్వ ఉంది ఏఏ గ్రామాలకు ఉపయోగకరంగా ఉంటుందన్న విషయాన్ని మైనర్ ఇరిగేషన్ ఎ.ఈ రామ్మోహన్ రెడ్డికి ఫోన్ చేసి వివరాలు అడిగి తెలుసుకున్నారు. దద్దనాల ప్రాజెక్టు పూర్తి సామర్థ్యం 25 అడుగుల మేర నీరు నిల్వ చేయవచ్చుని ప్రస్తుతం 13 అడుగుల మేర నీరు నిల్వ ఉందని ఎ.ఈ తెలిపారు. ఆర్.అండ్.బి శాఖా మంత్రి బి.సి జనార్థన్ రెడ్డి వారం రోజుల క్రితం సొంత నిధులు ఖర్చు చేసి ఈ మోటార్లకు మరమ్మత్తులు చేయించి ఎత్తిపోతల పథకానికి నీరు విడుదల చేశారని ఇప్పటి వరకు 2అడుగుల మేర నీటి మట్టం ఉందని తెలిపారు. ప్రాజెక్టులో నీరు నిల్వ ఉండటం ద్వార 5 గ్రామాలకు 1500 ఎకరాల ఆయకట్టుకు ప్రయోజనకరంగా ఉంటుందని బనగానపల్లె పట్టణంతోపాటు 12 గ్రామాల ప్రజలకు త్రాగునీటి సమస్య ఉండదని వారు తెలిపారు. బి.సి జనార్థన్ రెడ్డి ప్రత్యేక చొరవ తీసుకొని దద్దనాల ఎత్తిపోతల పథకానికి నీరు విడుదల చేయడంపట్ల ఆయా గ్రామాల ప్రజలు హర్షం వ్యక్తం చేశారు.



దద్దనాల ప్రాజెక్టును పరిశీలిస్తున్న బి.సి రాజారెడ్డి

# జిల్లా ప్రజలకు మంచి సేవలు అందించాలి

**:- జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్**

**కర్నూలు క్రైం, మేజర్‌న్యూస్ :** కర్నూలు జిల్లా ప్రజలకు మంచి సేవలు అందించి పోలీస్ గౌరవం పెంపొదించాలని జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ అన్నారు. గురువారం ప్రొబేషనరీ శిక్షణ పూర్తి చేసుకున్న 8మంది ఎస్ఐలు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్‌ను ఆయన చాంబర్‌లో కలిశారు. ఇటీవల అనంతపురంలో శిక్షణ పూర్తి చేసుకున్న వారిలో ఏడు మంది ఎస్ఐలు,ఒక మహిళా ఎస్ఐలను కర్నూలు జిల్లాకు కేటాయించారు. ఈ సందర్బంగా ఎస్పీ మాట్లాడుతూ పోలీస్‌స్టేషన్లకు వచ్చే బాధితుల పట్ల సున్నితంగా వ్యవహరించి వారి సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేయాలన్నారు. విధి నిర్వహణలో నిష్పక్షపాతంగా సేవలందించి పోలీస్ శాఖకు పేరుప్రతిష్టలను ఇనుమడింప చేయాలని ఆయన సూచించారు. ప్రొబేషనరీ ఎస్ఐలను ప్రస్తుతం గ్రేహ్యాండ్స్, బెటాలియన్,సమస్యాత్మక ప్రాంతాల్లో కొన్ని నెలల పాటు విధుల్లో పాల్గొంటారని తెలిపారు.



జిల్లా ఎస్పీతో ప్రొబేషనరీ ఎస్ఐలు

# నల్లమల అడవిలో చెలరేగుతున్న మంటలు

**- పట్టించుకోని అధికార ఘనం**

**మహానంది, మేజర్‌న్యూస్ :** మహానంది సమీపంలోని నల్లమల అడవి అగ్నికి ఆహుతి అవుతున్నా అధికారులు పట్టించుకోకపోవడంపై పలు విమర్శలు రేకెత్తుతున్నాయి. గత వారం రోజులుగా ప్రతి నిత్యం నల్లమల అడవి అగ్నికి ఆహుతి అవుతూనే ఉంది. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పచ్చని చెట్లు పెంచండి.. ప్రకృతిని కాపాడండి అంటూ చేస్తున్న నినాదాలు కాగితాలకు, బోర్డులకే పరిమితమవుతున్నాయని, అడవుల సంరక్షణ ఎక్కడా అంటూ ప్రజలు ప్రశ్నిస్తున్నారు. భారీగా ఎగసిపడుతున్న మంటలతో నల్లమల అడవిలోని వృక్ష సంపద కాలిబూడిద అవుతున్నా ఫారెస్టు అధికారులకు పట్టదా అంటూ ప్రజలు ప్రశ్నిస్తున్నారు. ఈ మంటలలో వన్య ప్రాణులు సైతం కాలి బూడిదవుతున్నాయని, వన్య ప్రాణులను కాపాడండి అంటూ అటవీ అధికారులు చేస్తున్న ప్రచారాలపై ప్రజలు తమదైన శైలిలో విమర్శలు గుప్పిస్తున్నారు. ఈ మంటలలో భారీ వృక్షాలు సైతం కాలి బూడిదె అవుతూ నేలవాలుతున్నాయని, ఈ మంటలను అదుపు చేయకపోతే అడవులను కోల్పోయే ప్రమాదం ఉందని ప్రజలు పేర్కొంటున్నారు. సకాలంలో వర్షాలు కురువాలంటే చెట్లను పెంచండి.. ఈవృక్ష సంపదను కాపాడుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందని గొప్పలు చెప్పుకుంటున్న అటవీ అధికారులు వీటిపై తగు జాగ్రత్తలు తీసుకోవడంలో విఫలమవుతున్నారని, కేవలం గదులకే పరిమితం అవుతున్నారని ప్రజలు పేర్కొంటున్నారు. అటవీ సంపద - వన్య ప్రాణుల రక్షణ పేరుతో నల్లమల అటవీ మార్గంలో వెళ్లే ప్రతీ వాహనాల నుంచి పైకం వసూలు చేస్తున్నారు. లక్షల రూపాయల ధనార్జన పొందే అటవీ శాఖ అడవుల సంరక్షణ ఎక్కడ చేపట్టిందంటూ వాహనదారులు విమర్శిస్తున్నారు. అడవులలో ఉండే హిందూ దేవాలయాలపై అడవుల రక్షణ పేరుతో హుకుంలు జారీ చేసే అటవీ అధికారులు అగ్నికి ఆహుతి అవుతున్న అడవులపై చర్యలు ఎక్కడ తీసుకుంటున్నారని ప్రశ్నిస్తున్నారు. ఇప్పటికైనా అటవీ అధికారులు నిర్లక్ష్యం వీడి అటవీ సంపదను కాపాడాలని, పచ్చని చెట్లను రక్షించాలని ప్రజలు కోరుతున్నారు.



అగ్నికి ఆహుతి అవుతున్న నల్లమల అడవీ

## మసీదు నిర్మాణానికి భూమిపూజ

**ఎమ్మిగనూరు టౌన్, మేజర్ న్యూస్ :** ఎమ్మిగనూరు మండల పరిధిలోని సిరాలదొడ్డి సమీపంలో వెలసిన సయ్యద్ బాబా ఫరీద్ స్వామి వారి దర్గాలో నూతన మసీదు, మద్రాసా నిర్మాణానికి గురువారం భూమి పూజ చేశారు. దర్గా పిఠాధిపతి సయ్యద్ నూర్ బాబా సాహెబ్, సయ్యద్ సర్ఫరాజ్ బాబా సాహెబ్ లు ప్రత్యేక పూజలు చేసి మస్జిద్ ఈ హైదరి, మద్రాసా ఏ సుహార వారదియా అల్వీయ్యాహ్ నిర్మాణ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో భక్తులు, తదితరులు పాల్గొన్నారు.



# ఫోక్సో చట్టంపై అవగాహన సదస్సు



**నంద్యాల కల్చరల్, మేజర్‌న్యూస్ :** నంద్యాల శ్రీరామకృష్ణ డిగ్రీ కళాశాల వివేకానంద ఆడిటోరియంలో గురువారం ఉమెన్ ఎంపవర్‌మెంట్ సెల్ , ఎన్ఎస్ఎస్ విభాగం ఆధ్వర్యంలో ఫోటో చట్టంపై అవగాహన సదస్సును నిర్వహించారు. ఈసదస్సుకు కళాశాల చైర్మన్ డాక్టర్ రామకృష్ణారెడ్డి అధ్యక్షత వహించారు. ముఖ్య అతిథిగా ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జి రాధారాణి పాల్గొన్నారు. ఈసందర్భంగా రాధారాణి మాట్లాడుతూ విద్యార్థులు ఫోక్సో చట్టంపై అవగాహన కలిగి ఉండాలన్నారు. విద్యార్థులు ఫోక్సో చట్టంపై అవగాహన కలిగి ఉండాలన్నారు. చిన్న పిల్లలు ముఖ్యంగా 18 సంవత్సరాల లోపు పిల్లలు పట్ల సెక్సువల్ హెరాస్‌మెంట్ కాని ఫిజికల్‌గా గాని ఇబ్బంది పెట్టడం హింసించడం అత్యాచారాలు చేయడం మానసికంగా శిక్షిం చడం, తదితర టీజింగ్ చేయకూడదన్నారు. ఈ చట్టం చాలా శక్తివంతమైందన్నారు. నాన్ బెయిలబుల్, అరెస్ట్ వారెంట్ ఉంటుందన్నారు. ఆడపిల్లలు వాళ్ళ పేర్లు గాని వాళ్ళకు సంబం ధించిన వివరాలు మీడియాలో కాని, ఇతరతర ఎక్కడా బహిర్గతం చేయకూడదన్నారు. సోషల్ మీడియాకు దూరంగా ఉండాలన్నారు. డాక్టర్ రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ ఈ మధ్య కాలంలో సమాజంలో యువతలో నేర ప్రవృత్తి పెరిగిందని ముఖ్యంగా 18 సంవత్సరాల లోపు పసిపిల్లలను అత్యాచారం హింసించడం వంటి పనులు చేస్తున్నారని ఇది సమాజం హర్షించదగ్గ అంశాలు కాదని భారతదేశం సనాతన ధర్మం గురువుల పరంపర తల్లిదండ్రుల గొప్పతనం కలిగిన దేశం అని సమాజంలో ఉన్నతమైన పౌరులుగా ఎదగాల న్నారు. ప్రిన్సిపల్ సుబ్బయ్య మాట్లాడుతూ ఫోక్సో చట్టంపై ప్రతి ఒక్కరు అవగాహన పెంచుకోవాలన్నారు. అనంతరం కళాశాల యాజమాన్యం జడ్జిని సన్మానించారు.

## ప్రశ్నించిన వారిపై తప్పుడు కేసులు బనాయించడం బిజెపి ప్రభుత్వానికి అలవాటుగా మారింది



**ఆళ్లగడ్డ, మేజర్ న్యూస్ :** ప్రశ్నించిన వారిపై తప్పుడు కేసులు బనాయించడం బిజెపి ప్రభుత్వానికి అలవాటుగా మారిందని ఆళ్లగడ్డ జాయింట్ యాక్షన్ కమిటీ కన్వీనర్ బీరువాల భాష అన్నారు. సోషల్ డెమొక్రటిక్ పార్టీ ఆఫ్ ఇండియా జాతీయ నాయకుడు షేక్ ఫైజ్ ను ఈడీ అధికారులు అకారణంగా అరెస్టును నిరసిస్తూ ఆళ్లగడ్డ ఎస్.డి. పి.ఐ పార్టీ నాయకులు, జాయింట్ యాక్షన్ కమిటీ నాయకులు గురువారం నిరసన వ్యక్తం చేశారు. పట్టణంలోని నాలుగు రోడ్ల కూడలి వద్ద ఎస్ డి పి ఐ పార్టీ నాయకులు పిలుపుమేరకు జాయింట్ యాక్షన్ కమిటీ కన్వీనర్ బీరువాల భాష నిరసన కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. కేంద్రలోని బిజెపి ప్రభుత్వం దేశంలో ప్రశ్నించిన వారిపై అక్రమ కేసులు బనాయించి వేధింపులకు పాల్పడడం పరిపాటిగా మారిపోయిందని విమర్శించారు. ముస్లింల వక్ఫ్ బోర్డు ఆస్తులకు సంబంధించి దేశవ్యాప్తంగా నిరసనలు వ్యక్తం చేస్తున్న ఎస్డిపిఐ నాయకుల పై కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం అకారణంగా సాకులను చూపుతూ అరెస్టులకు తెగబడుతుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. జాతీయ నాయకుడు షేక్ ఫైజ్ ను తక్షణమే విడుదల చేయాలని వారు డిమాండ్ చేశారు.

## పిహెచ్సిలో మరమ్మత్తుల పనులకు ఆమోదం: ఎంపీపీ వీరభద్రుడు

**చాగలమర్రి, మేజర్ న్యూస్ :** మండల కేంద్రమైన చాగలమర్రిలోని పిహెచ్సిలో అత్యవసరమైన మరమ్మత్తు పనులు చేపట్టాలని హెచ్ఎస్ అధ్యక్షుడు, ఎంపీపీ వీరభద్రుడు తెలిపారు. గురువారం పిహెచ్సిడిడిఓ జగదీష్ చంద్రారెడ్డిఅధ్వర్యంలో నిర్వహించిన అసుపత్రి అభివృద్ధి కమిటి సమావేశాని ఎంపీపీ వీరభద్రుడు అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పిహెచ్సిలో కిటికిలకు తలుపులు, మూత్ర శాలలకు కావలసి మరమ్మత్తులు, అలాగే త్రాగునీటి సౌకర్యానికి ఏర్పాట్లు తదితర మరమ్మత్తు పనులను నిర్వహించటానికి కమిటి ఆమోదం తెలిపిందన్నారు. అనంతరం స్థానికి పిహెచ్సిలోని ఎఎన్ఎంలు అప్పగించిన సర్వే విధులను తోలగించాలని, వైద్యారోగ్యశాఖకు సంబంధించిన పనుల భారం వారికి ఏక్కువైందని ఎంపీడిఓ రాజేంద్రప్రసాద్కు సూచించారు.



ప్రభుత్వ హాస్పిటల్ లో ఆరోగ్య సమస్యలపై మాట్లాడుతున్న ఎంపీపీ వీరభద్రుడు

ఎన్సిడిసిడి సర్వేపై ఆయన సమీక్ష నిర్వహించారు. ఈ కార్యక్రమంలో స్థానిక వైద్యురాలు అంజలి. సూపర్వైజర్ శివరామలింగారెడ్డి, ముత్యాలపాడు పిహెచ్సి ఆరోగ్య విస్తరణ అధికారులు వెంకటేశ్వర్లు, సుబ్బారాయుడు, ఎంఎన్ఎంలు, ఆశ కార్యకర్తలు పాల్గోన్నారు.

## మహాధర్నకు అనుమతి ఇవ్వాలని సిడిపిఓకు వినతి

**వెల్దుర్తి,మేజర్న్యూస్:**ఏఐటీయూసీ అనుబంధ సంఘం ఏపీ అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ స్థానిక వెల్దుర్తి ప్రాజెక్ట్ సిడిపిఓ కార్యాలయంలో మార్చి 10 తేదీ చలో విజయవాడ మహాధర్నకు పరిమిషన్ ఇవ్వవలసిందిగా సిడిపిఓ ఆఫీసులో సూపర్వైజర్ సునీత. సరస్వతిలకు గురువారం వినతి పత్రం ఇవ్వడం జరిగిందని ఏఐటీయూసీ మండల అధ్యక్షుడు బి మాధవస్వామి అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వంలో సుమారు 42 దినాలు



నిరవధిక సమ్మె కొనసాగించి డిమాండ్ల పై పోరాటం చేయడం జరిగింది అప్పుడు ప్రతిపక్షంలో ఉన్న టిడిపి ప్రభుత్వం అన్ని విధాలుగా ఆదుకుంటామని హామీ ఇవ్వడం జరిగింది. కొత్త ప్రభుత్వం ఎన్నో ఆశలు పెట్టుకున్న ఇంతవరకు ఏమీ అమలు చేయలేదు. రోజురోజుకీ అదనం పని పెరగడం తప్ప తగిన పనికి గుర్తింపు లేదని పోరాటమే శరణమని భావించి వివిధ సంఘాలు ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావాలని నిర్ణయించాయి. ఏపీ అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ ప్రతి ఒక్కరూ మార్చి 10 విజయవాడలో జరిగే మహాధర్నకు పాల్గొని విజయవంతం చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఈదమ్మ ఎఫ్సీబా రేణుక షబానా షమీనా తదితరులు పాల్గొన్నారు.

## మహిళలు తమ ఆశయాల సాధనకై పోరాడాలి



జ్యోతి ప్రజ్వలన చేస్తున్న మహిళలు

**కల్లూరు, మేజర్ న్యూస్ :** మహిళలు అనుకుంటే సాధించలేనిది ఏదీ లేదని ప్రతి మహిళ తమ ఆశయ సాధనకై పోరాడాలని సెయింట్ జోసఫ్ డిగ్రీ కళాశాల డీన్ వై శౌరిలురెడ్డి, పొదుపు మహిళా సంఘం అధ్యక్షురాలు విజయభారతిలు అన్నారు. గురువారం అశోకా ఇంజనీరింగ్ ఉమెన్ కాలేజీలో మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని ప్రతి ఏడాది నిర్వహించే సాచీ-2025 వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అశోకా ఉమెన్స్ కళాశాల చైర్మన్ అశోకవర్ధన్‌రెడ్డి ఆధ్వర్యంలో జరిగాయి. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతిఒక్కరు మహిళల ఎదుగుదలకు, సాధికారతకు అండగా నిలుస్తూ సమాజాన్ని మరింత పురోగమనం దిశగా తీసుకెళ్లేందుకు కృషి చేయాలన్నారు. ఈ వేడుక విద్యార్థినీలకు గొప్ప ప్రేరణగా నిలిచి మహిళల విజయాలను గౌరవించే వేదికగా నిలిచిందన్నారు. మహిళలు పరస్పరం అండగా ఉంటే సమాజంలో అనేక మార్పులు సాధ్యమవుతాయన్నారు. అనంతరం ఈ ఏడాది వివిధ రంగాల్లో విశేష సేవలు అందించిన 12మంది మహిళలు సస్యముప్పా,కృష్ణాపురం జగతిరెడ్డి,దివ్యారెడ్డి,న్యాయవాది ఎస్ నజీమ్ కౌన్సర్, భువనేశ్వరి, మూలశిరీషరెడ్డి,డాక్టర్ కె శాంత,డాక్టర్ సి విజయసురే, ఎం ఇందిరా శాంతి,జాఫ్రిన్ షేక్, డాక్టర్ శ్రవ్య రాజశేఖర్,ముజ్జేటి అన్వితలను శాలువా, పూలమాలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఇంజనీరింగ్ కాలేజ్ సిఈఓ డాక్టర్ హరీష్ కృష్ణ, ప్రిన్సిపల్ నవీన్,విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

## పోసాని బెయిల్ పిటిషన్ నేటికి వాయిదా

**ఆదోని, మేజర్ న్యూస్:** సినీ నటుడు పోసాని కృష్ణ మురళి దాఖలు చేసిన బెయిల్ పిటిషన్‌పై కోర్టులో గురువారం ఆయన తరపున న్యాయవాదులు వాదనలు వినిపించారు. అయితే ప్రాసిక్యూషన్ వారు కౌంటర్ దాఖలు కోరడంతో అందుకు మెజిస్ట్రేట్ కోర్టు విచారణను శుక్రవారానికి (నేడు) వాయిదా వేసినట్లు పోసాని తరపున న్యాయవాదులు తెలిపారు. అంతేకాకుండా పోసాని కృష్ణమురళిని మూడు రోజుల కస్టడీని కోరుతూ ఆదోని పోలీసులు పిటిషన్ దాఖలు చేశారు. దీనిపై పోసాని తరపు న్యాయవాదులు స్పందించారు. ఒకవేళ తప్పని పరిస్థితిలో కస్టడీకి కోర్టు అనుమతినిస్తే.. పోసాని కృష్ణ మురళి ఆరోగ్య పరిస్థితిని దృష్టిలో ఉంచుకుని మూడు రోజుల కస్టడీని ఒకరోజుకు కుదించాలని కోర్టులో తమ వాదనలు వినిపిస్తామని స్పష్టం చేశారు. అది కూడా ఒక ఎస్పీ కార్యాలయంలోనో లేకపోతే డీఎస్పీ కార్యాలయంలోనో ఒక న్యాయవాది సమక్షంలో పోసాని విచారణ జరగేలా చూడాలని కోర్టు వారిని తాము అభ్యర్థిస్తామని వెల్లడించారు.



కోర్టు వివరాలు అందిస్తున్న పోసాని తరపు న్యాయవాదులు

## ఇంటి, నీటి పన్నులను సకాలంలో చెల్లించాలి

### నగరపాలక కమిషనర్ యస్.రవీంద్ర బాబు



**కర్నూలు, మేజర్ న్యూస్ :** నగరపాలక సంస్థకు చెల్లించవలసిన ఇంటి, నీటి పన్నులను సకాలంలో చెల్లించాలని నగరపాలక కమిషనర్ యస్.రవీంద్ర బాబు గురువారం ఒక ప్రకటనలో ప్రజలను కోరారు. నగరపాలక కార్యాలయంలో మార్చి 31వ తేదీ వరకు సెలవు దినాలైన రెండో శనివారం, ఆదివారం రోజుల్లో సైతం పన్ను వసూలు కేంద్రాలు తెరిచే ఉంటాయని, అదే విధంగా ప్రతి రోజు అదనంగా గంటపాటు (సాయంత్రం 6 గంటల వరకు) తెరిచే ఉంటాయని పేర్కొన్నారు. నగర ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని, సకాలంలో పన్నులు చెల్లించి నగరాభివృద్ధికి తోడ్పాటు అందించాలని కమిషనర్ కోరారు.

## విద్యతోనే ఉన్నత శిఖరాలు .. నంద్యాల డీఈవో

### -: పబ్లిక్ పరీక్షల పై విద్యార్థులకు సలహాలు -: కొణిదెల జడ్పీ పాఠశాలలో సరస్వతి పూజ



**నందికొట్కూరు రూరల్ మేజర్ న్యూస్ :** గ్రామీణ ప్రాంత విద్యార్థులలో మేధాశక్తి పట్టుదల ఉంటుందని దానిని సద్వినియోగం చేసుకుంటే ఉన్నత శిఖరాలు చేరుకోవచ్చని నంద్యాల జిల్లా విద్యాశాఖ అధికారి పి .జనార్దన్ రెడ్డి అన్నారు. గురువారం మండల పరిధిలోని కొణిదెల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి విద్యార్థులు సరస్వతి పూజను వేద పండితుల చేత నిర్వహించారు. పదవ తరగతి విద్యార్థులతో ప్రత్యేక సమావేశం నిర్వహించి పబ్లిక్ పరీక్షలకు ఎలా సిద్ధం కావాలో ఆరోగ్యం ఆహార తదితర వాటిపై తీసుకోవాల్సిన జాగ్రత్తలపై సలహాలు సూచనలు చేశారు. అంతేకాక పట్టుదలతో చదివితే 100% ఉత్తీర్ణత సాధిస్తారని, మంచి ర్యాంకులు వస్తాయన్నారు. కష్టపడి కాకుండా ఇష్టపడి చదివినప్పుడే విద్యలో రాణించగలనన్నారు . అనంతరం విద్యార్థులకు స్టడీ మెటీరియల్స్ అందజేశారు. పీఎం శ్రీ కార్యక్రమంలో భాగంగా కెమిస్ట్రీ ల్యాబ్ ను, క్రీడ మైదానం పరిశీలించారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి సుభాన్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీరామచంద్రమూర్తి, పాఠశాల ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## సైన్స్ ఫేయిర్‌లో విద్యార్థినీల రోబో మిషన్

**ఆదోని రూరల్, మేజర్ న్యూస్ :** పట్టణంలోని మిల్టన్ గ్రామర్ స్కూలులో ప్రిన్సిపల్ నాగరాజు, సీఓ వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో సైన్స్‌ఫేయిర్ నిర్వహించారు. గురువారం వారు మాట్లాడుతూ,2024 -25 విద్యా సంవత్సరం 9వ తరగతి విద్యార్థినీలు మాట్లాడే రోబోను అలెగాజగా పేరు పెట్టారు. సినిమాల్లో రోబోకాకుండా రియల్‌గా తిలకించేందుకు ఉపయోగపడే విధంగా విద్యార్థినీలు మాట్లాడే రోబోను తయారు చేయడం హర్షించదగ్గ విషయమన్నారు. ఈ రోబో సైన్స్‌ఫేయిర్‌లో ఉంచడం వలన చూపరులకు ఎంతోగానో ఆకట్టుకొంది. రోబోను తయారు చేయడం వలన విద్యార్థినీల తేజశ్విని, ఉమా, సాయిస్నేహా, సంజన, లావణ్య, హిందూతోపాటు మరో 10మంది విద్యార్థులు ప్రిన్సిపల్, సీఓ, క్లాస్ టీచర్ వెంకటేశ్వర్లు, ఉపాధ్యాయులు, అభినందించారు.



రోబోను తయారు చేసిన విద్యార్థినీలు

## జీబీపీ విద్యార్థులకు ఉచితంగా పరీక్షల ప్యాడ్లు



**గోనెగండ్ల, మేజర్ న్యూస్ :** జీబీపీ విద్యార్థులు పదవతరగతిలో వందశాతం ఉత్తీర్ణత సాధించాలని అందుకు విద్యార్థులు కష్టపడాలని ఎంఈవో నీలకంఠ అన్నారు. మండల కేంద్రమైన గోనెగండ్లలోని కేజీబీవీ పాఠశాలలో పదవ తరగతి చదువుతున్న విద్యార్థులకు గురువారం ఎంఈవో నీలకంఠ ఉచితంగా పరీక్షలు రాసేందుకు ప్యాడ్లను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడ తూ ఈ నెల 17 నుంచి పదవ తరగతి విద్యార్థులకు పరీక్షలు ప్రారంభం అవుతున్నాయి కావున ప్రతి విద్యార్థి కష్టం పడి చదివి పాస్ అయి పాఠశాలకు మంచి పేరు తీసుక రావాలని కోరారు. ఈ పరీక్షలు జబ్లింగ్ పద్దతిలో కొనసాగుతాయని పరీక్ష కేంద్రంకు ఒక గంటముందే వచ్చి ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో కేజీబీవీ పాఠశాల సిబ్బంది. పాల్గొన్నారు.

## మహిళలకు చట్టాలపై అవగాహన

**సి.బెళగల్ మేజర్ న్యూస్ :**

మర్చి 08 అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా మండలంలో మండల ఎస్ఐ. తిమ్మారెడ్డి పలు మహిళా కార్యక్రమాలు నిర్వహించారు. అందులో భాగంగా గురువారం పొదుపు మహిళలు, బాలికలకు పోలీస్ స్టేషన్‌లో లభించే రక్షణ, చట్టాలు, సాయహాయం, సెల్ఫ్ పోర్టక్షన్ వంటి వాటిపై అవహగానా కలిపించారు. ఈ కార్యక్రమంలో మండల ఎస్ఐ. తిమ్మారెడ్డి, పోదుపు మహిళలు, బాలికలు పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



మహిళలకు చట్టలపై అవగాహన కల్పిస్తున్న ఎస్ ఐ. తిమ్మారెడ్డి

సూర్య



# ఔత్సాహిక మహిళా పారిశ్రామికవేత్తలను ప్రోత్సహించండి



మహిళల స్టాళ్ళను పరిశీలిస్తున్న కలెక్టర్ రాజకుమారి

**నంద్యాల కల్చరల్, మేజర్‌న్యూస్ :** మహిళల్లో ఔత్సాహిక పారిశ్రామికవేత్తలను ప్రోత్సహించి వ్యాపార రంగంలో స్థిరపడితే మరికొంతమంది మహిళలకు ఉపాధినిచ్చే అవకాశాలు ఉంటాయని జిల్లా కలెక్టర్ రాజకుమారి అన్నారు. గురువారం నంద్యాల పట్టణంలోని ఎస్‌బీఐ కాలనీలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ సందర్భాన్ని పురస్కరించుకుని ఏర్పాటు చేసిన చిరు వ్యాపారుల ప్రదర్శన, విక్రయ కేంద్రాలను కలెక్టర్ పరిశీలించారు. ఈసందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా జిల్లాలో వారం రోజుల పాటు నిర్దేశింఇన షెడ్యూల్ ప్రకారం పలు కార్యక్రమాలు చేపట్టడం జరిగిందన్నారు. అందులో భాగంగా మొదటి రోజు ర్యాలీలు, అవగాహన కార్యక్రమాలు నిర్వహించుకుని ఆడబిడ్డ పుట్టిన వెంటనే ఒక మొక్క నాటడం లాంటి కార్యక్రమాలు కూడా చేపట్టామన్నారు. మహిళల్లో ఉన్న తపన, శక్తితో ఆటు నైపుణ్యంతోడైతే పారిశ్రామికంగా ముందుకు వచ్చే అవకాశం ఉంటుందని కలెక్టర్ తెలిపారు. ప్రస్తుతం ఉన్న సొసైటీలో మహిళలు వారికి ఉన్న బాధలను అధిగమించి విజయాలు సాధించిన వారున్నారన్నారు. సమస్యల్లో ఉన్న మహిళలను స్వశక్తితో పైకి రావడానికి చేయూతను ఇవ్వాలన్నారు. మహిళా చిరు పారిశ్రామికవేత్తలు ఎంతో నాణ్యతతో ఉత్పత్తులను తయారు చేసి చక్కటి మార్కెటింగ్ సౌకర్యం కల్పించి చేపట్టిన వృత్తిని లాభదాయకంగా మార్చుకుని మరికొంత మందికి ఉపాధి కల్పించడం చాలా సంతోషకరమన్నారు. ఇదే తరహాలో మరింత మందికి స్ఫూర్తినిచ్చే చేయూతనందిస్తే రానున్న మహిళా దినోత్సవం నాటికి ఇంకా పెద్ద ఎత్తున మహిళలు పారిశ్రామికవేత్తలుగా మారే అవకాశం ఉందని కలెక్టర్ తెలిపారు. కార్యక్రమంలో ఐసీడీఎస్ పీడీ లీలావతి, పరిశ్రమల శాఖ జీఎం జవహర్‌బాబు, మున్సిపల్ కమిషనర్ నిరంజన్‌రెడ్డి, మెప్మా పీడీ నాగశివలీల తదితరులు పాల్గొన్నారు.

# పరీక్షల్లో 6 మంది విద్యార్థులు డీబార్

## – పరీక్షా కేంద్రాన్ని తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్



పరీక్షా కేంద్రాన్ని తనిఖీ చేస్తున్న కలెక్టర్ రంజిత్‌భాషా

**కర్నూలు స్పోర్ట్స్, మేజర్ న్యూస్ :** కర్నూలు జిల్లా వ్యాప్తంగా గురువారం జరిగిన ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం పరీక్షల్లో నగరంలోని బి క్యాంపులో ఉన్న ప్రభుత్వ జూనియర్ కళాశాల (ఒకేషనల్) పరీక్షా కేంద్రం నందు చూచిరాతకు పాల్పడిన ఆరుగురు విద్యార్థులను డీబార్ చేసినట్లు ఆర్ఐఓ గురువయ్య శెట్టి మీడియాకు వెల్లడించారు. 25,250మంది విద్యార్థులు పరీక్షకు హాజరు కావాల్సి ఉండగా 24,495మంది విద్యార్థులు పరీక్షకు హాజరు కాగా 744మంది పరీక్షలకు గైర్హాజరయ్యారు.

**పరీక్ష కేంద్రాన్ని తనిఖీ చేసిన కలెక్టర్ :** ఇంటర్మీడియట్ పరీక్షల్లో భాగంగా గురువారం నగరంలోని ఉస్మానియా కళాశాలలో జరిగిన ఫస్ట్ ఇయర్ పరీక్ష కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ రంజిత్ భాషా ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఇంటర్మీడియట్ పరీక్షలు ప్రశాంత వాతావరణంలో జరిగే విధంగా అన్ని రకాల ఏర్పాట్లను చేపట్టామని ఆయన తెలిపారు.

# ప్రతిపక్ష హోదా ఎలా వస్తుందో జగన్‌కు తెలియదా..!

## – కూడా ఛైర్మెన్ సోమిశెట్టి వెంకటేశ్వర్లు



**కర్నూలు, మేజర్ న్యూస్ ప్రతినిధి :** ప్రతిపక్ష హోదా అన్నది ఒకరు ఇస్తే వచ్చేది కాదని ప్రజలు ఓట్లు వేసి సీట్లు ఇస్తేనే వస్తుందని ఆ విషయం కూడా మాజీ సిఎం జగన్ మోహన్‌రెడ్డికి తెలియక పోవడం విడ్డూరంగా ఉందని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి,కూడా చైర్మన్ సోమిశెట్టి వెంకటేశ్వర్లు ఎద్దేవ చేశారు. గురువారం తన కార్యాలయంలో మీడియాతో మాట్లాడారు. గత సార్వత్రిక ఎన్నికల్లో చావుతప్పి కన్నులొట్టబోయినట్లు వైసిపికి రాష్ట్ర ప్రజలు కేవలం 11సీట్లకే పరిమితం చేశారని విమర్శిం చారు. అయితే తనకు ప్రతిపక్ష హోదా కావాలంటూ హోదా లేనిదే అసెంబ్లీకి రాను అంటూ చిన్నపిల్లాడిలా మాట్లాడుతున్నారన్నారు. చంద్రబాబునాయుడుకు గతం లో ప్రతిపక్ష హోదా తానే ఇచ్చానని జగన్ చెప్పడం రాజకీ య అపరిపక్వానికి నిదర్శనమన్నారు. అరాచక శక్తులను ప్రోత్సహిస్తున్న వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఖచ్చితంగా జైలుకు వెళ్లడం ఖాయమని హెచ్చరించారు.

# నవోదయ 2.0ను పకడ్బందీగా నిర్వహించాలి

## : ఎక్సైజ్ డిప్యూటీ కమీషనర్ శ్రీదేవి



**కర్నూలు క్రైం, మేజర్ న్యూస్ :** రాష్ట్ర ప్రభుత్వం నాటుసారాను సమూలంగా నిర్మూలించడానికి ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన నవోదయ 2.0ను పకడ్బందీగా నిర్వహించాలని ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ డిప్యూటీ కమీషనర్ శ్రీదేవి అన్నారు. గురువారం స్థానిక ఎక్సైజ్ కార్యాలయంలో ఎక్సైజ్ సిబ్బంది క్రైం మీటింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నాటుసారా తయారీ విక్రేతలపై గ్రామస్థాయిలో ఎంతమందిపై కేసులు నమోదు చేశారని, ఎంతమందిపై బైండోవర్‌లు చేశారని, గ్రామసాధయిలో కమిటీలు నిర్వహించారా లేదా అని సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. పొరుగు రాష్ట్రాలైన కర్ణాటక, తెలంగాణ రాష్ట్రాల నుండి వస్తున్న మద్యంను అరికట్టేందుకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలన్నారు. అదే విధంగా గ్రామాల్లో పాత నేరస్తులను గుర్తించి స్థానిక ప్రజల ఆద్వర్యంలో అవగహన సదస్సులు నిర్వహించాలన్నారు. హనుమంతరావు, మచ్చ సుధీర్‌బాబు, డి రామకృష్ణారెడ్డి, హర్ష యశస్కర్,సిబ్బంది పాల్గొన్నారు.

# అసెంబ్లీలో అధికార పార్టీ ఇష్టానుసారంగా వ్యవహరిస్తుంది

- వైకాపా ఎమ్మెల్యేలు అసెంబ్లీకి వెళ్లి ప్రజల పక్షాన పోరాడాలి
- సిపిఐ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ



**కర్నూలు స్పోర్ట్స్, మేజర్ న్యూస్ :** రాష్ట్ర అసెంబ్లీలో ప్రతిపక్ష పార్టీ లేకపోవడంతో అధికార పార్టీ ఇష్టానుసారంగా వ్యవహరిస్తుందని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ విమర్శించారు. గురువారం నగరంలోని సిపిఐ కార్యాలయంలో ఆయన విలేకర్ల సమావేశంలో మాట్లాడారు. శాసనసభ బడ్జెట్ సమావేశాల్లో సరైన రీతిలో అర్థవంతమైన చర్చలు జరగడం లేదన్నారు. అసెంబ్లీలో ప్రతిపక్ష పార్టీలు లేనందున ప్రశ్నించేవారు లేకపోవడంతో కూటమి ఎమ్మెల్యేలు ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్నారన్నారు. ఇప్పటికైనా వైకాపా నుంచి గెలిచిన ఎమ్మెల్యేలు అసెంబ్లీలోకి వెళితేనే ప్రజా సమస్యలను వెలుగెత్తి చాటేలా ప్రశ్నించాలన్నారు. రాష్ట్రం ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నా రూ. 3లక్షల22వేల కోట్లు బడ్జెట్‌లో పెట్టడం ధైర్యంతో కూడిన పనే అన్నారు. వ్యవసాయ, సాగునీటి ప్రాజెక్టులు, గృహనిర్మాణ శాఖతో పాటు మరికొన్ని ఇతర శాఖలకు తక్కువ నిధులు కేటాయించడం బాధాకరమన్నారు. టిడ్కో ఇళ్ల కోసం లబ్దిదారులు ఎదురు చూస్తున్నారని ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు లబ్దిదారులకు టిడ్కో ఇళ్లను వెంటనే అప్పగించాలని కోరారు.

# జన్మనిచ్చిన తల్లిదండ్రులకు పుట్టిన గడ్డ రుణం తీర్చుకుంటా

- నంద్యాల జిల్లా బీజేపీ అధ్యక్షుడు అభిరుచి మధు
- కేంద్ర నిధులతో బుర్రారెడ్డిపల్లెను ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దుతా
- గ్రామంలో పుట్టిన కేంద్రస్థాయిలో గుర్తింపు
- నంద్యాల టూ విదేశాల్లో అభిరుచి హోటల్
- బ్రాండ్ అంబాసిడర్‌గా మారి ఇంటిపేరుగా మారిన అభిరుచి మధు



మస్తాన్ వలి దర్గాలో ఫాతేహాలు నిర్వహిస్తున్న అభిరుచి మధు

**దొర్నిపాడుమేజర్,న్యూస్:** పచ్చని పంట పొలాలు చల్లటి వాతావరణం సెలయేరులు పక్షుల కిలకిల రావాలు పంట పొలాల్లో భూమాత మట్టి వాసన కలుపులు దీస్తూ విత్తు నాటుతూ లయబద్ధంగా చేస్తున్న పనులకు అలసట లేకుండా పసందైన జానపద గీతాలు ఆలకిస్తూ గ్రామీణ ప్రాంతాలు మాస్‌లోకం అనిపించే చిన్న గ్రామంలో జన్మించిన వ్యవసాయాన్ని నమ్ముకున్న ఆ కుటుంబంలో ఆణి ముత్యంలా తల్లిదండ్రుల అభిరుచులకు తగ్గట్టుగా చిన్నతనం నుంచే సేవాభావం కలిగి కేంద్రస్థాయిలో గుర్తింపు పొంది తల్లిదండ్రలుకు, పుట్టిన తడ్డకు పేరు తెచ్చి విదేశాల్లో వ్యాపారాలు విస్తరించేస్థాయికి ఎదిగిన నంద్యాల బిజేపి అద్యక్షుడు అభిరుచి మధు ఆళ్లగడ్డ నియోజకవర్గం దొర్నిపాడు మండలం బుర్రారెడ్డిపల్లె గ్రామంలో మధుసూదన్‌రావు (అభిరుచి మధు) వ్యవసాయ కుటుంబంలో జన్మించి అంచెలంచెలుగా ఎదుగుతూ వ్యాపారంతోపాటు రాజకీయంగా ఒక్కొక్క మెట్టు ఎదుగుతూ ఉన్నతస్థాయికి అధిరోహిస్తున్నారు. ఎంత ఎత్తుకు ఎదిగినా కన్నతల్లిదండ్రులను పుట్టిన గడ్డను మర్చిపోవడం లేదు. చిన్నతనం నుంచే సేవాభావం ఉండటంతో ఆ సేవనే ఆయన ఉన్నత స్థానానికి టర్నింగ్ పాయింట్‌గా మారింది. ఈ నేపథ్యంలోనే నంద్యాల బిజేపి జిల్లా అద్యక్షులుగా అభివృద్ధి మధు అయిన తరువాత స్వగ్రామానికి చెందిన అద్వకేట్ కాకర్ల రమేష్ చౌద్రి ఆహ్వానం మేరకు జిల్లా అద్యక్షులుగా బాధ్యతలు చేపట్టిన తరువాత గురువారం మొదటిసారి పుట్టిన గడ్డలో అడుగు పెట్టడంతో ఒక్కసారిగా కళ్లలో ఆనంద భాష్పాలు చూపిస్తూ చిన్ననాటి చిలిపి సంఘటనలు గుర్తు చేసుకూంటు తోటి మిత్రులను చూసి ఆనందంలో మునిగిపోయారు. చిన్న గ్రామంలో పుట్టి వ్యాపార పరంగా రాజకీయపరంగా ఎదిగిన అభిరుచి మధును సొంత మనిషి అని భావించిన గ్రామంలో ఉన్న చిన్న, పెద్ద అందరూ గజమాలతో ఘనస్వాగతం పలికారు. గ్రామంలో ఆయనకు అద్వకేట్ కాకర్ల రమేష్ చౌదరి ఆధ్వర్యంలో ఆయనకు బంతిపూల వర్షం కురిపిస్తూ భారీ పూలదండలు వేసి మంగళవాయిద్యాల మధ్య గ్రామ వీధుల్లో అంగరంగ వైభవంగా స్వాగతం పలికారు. గ్రామంలోని పిల్ల పెద్దలతో ఆప్యాయంగా పలకరించారు. ఇంటికి చేరుకున్న అభిరుచి మధును గ్రామానికి చెందిన పలువురు మిత్రులు కలిసి చిన్నతనంలో చేసిన అల్లరి చిలిపి చేష్టలు అన్ని గుర్తు చేశారు. గ్రామీణ ప్రాంతంలో పుట్టి ఉన్నతస్థాయికి ఎదిగి అందరికీ మంచి పేరు తీసుకొచ్చారని పొగడ్తలతో ముంచెత్తారు. ఈ సందర్భంగా అభిరుచి మధు మాట్లాడుతూ అద్వకేట్ కాకర్ల రమేష్ చౌదరి గ్రామ పెద్దల ఆధ్వర్యంలో గ్రామంలో మస్తాన్ స్వామి కందూరి మహోత్సవానికి నన్ను ఆహ్వానించినందుకు ప్రత్యేక కృతజ్ఞతలు తెల్పుతున్నట్లు ఆయన తెలిపారు. చిన్న గ్రామంలో పుట్టిన గ్రామంలో కులమతాలకు అతీతంగా అందరూ అన్ని పండుగలు పాల్గొని వేడుకలు చేసుకుంటారని ఆయన అన్నారు. గ్రామంలో ఉన్న దర్గాకు ఒక ప్రత్యేకత ఉందని జన్మనిచ్చిన తల్లిదండ్రులను పుట్టిన గడ్డను మర్చిపోకుండా ప్రతి ఏటా గ్రామానికి వస్తానని ఇక్కడ వాతావరణం ఆహ్లాదకరంగా ఉంటుందని గ్రామంలో విద్యను అభ్యశించి ఉన్నత చదువులు చదివి నంద్యాలలో వ్యాపార రంగంలో భాగంగా మొదటి మెట్టు అభిరుచి హోటల్ స్థాపించి మంచి పేరుతో డబ్బు సంపాదించాలని హోటల్స్, రియల్ఎస్టేట్ వ్యాపారాలు లాభాలు రావడంతో తనకు చేతనైన సేవా కార్యక్రమాలు చేయడంతో గుర్తింపు వచ్చిందని అంచెలంచెలుగా ఎదిగి రాజకీయపరంగా కొన్నాళ్లు తెలుగుదేశం పార్టీలో కొన్నేళ్లు ఉండి అనుకొని పరిస్థితుల్లో బిజేపి పార్టీలో చేరానని పార్టీని బలోపేతం చేయడలలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ కేంద్ర మంత్రులు అమిత్ షా, జె.పి నడ్డా, రాష్ట్ర బిజేపి అద్యక్షురాలు దగ్గుబాటి పురంధేశ్వరీ ఆశిస్సులతో నంద్యాల జిల్లా బిజేపి అద్యక్షునిగా పదవి లభించిందని ఆయన అన్నారు. గ్రామంలో కేంద్రం నిధులతో రోడ్లు, కాల్వలు, ప్రధాన ఆవాస్ యోజన పథకం కింద గృహాలు వచ్చేందుకు కృషి చేస్తానని బుర్రారెడ్డిపల్లె గ్రామాన్ని ఆదర్శవంతంగా తీర్చిదిద్దుతానని ఆయన అన్నారు. గ్రామానికి వచ్చిన తనను ఎంతో ఆప్యాయంగా సాదర స్వాగతం పలికిన రమేష్ చౌదరి , గ్రామ పెద్దలు , గ్రామ ప్రజలు , యువకులకు పేరుపేరునా ధన్యవాదాలు తెల్పుతున్నట్లు ఆయన తెలిపారు. కార్యక్రమంలో నంద్యాల జిల్లా బిజేపి అద్యక్షుడు అభిరుచి మధు, అద్వకేట్ కాకర్ల రమేష్ చౌదరి, గ్రామ పెద్దలు, ప్రజలు యువకులు పాల్గొన్నారు.